ninadam.in

తెలుగు దినపత్రిక

# నినాదం

నిఖార్సైన జర్నలిజం

ఆదివారం, మే 31, 2026 | సంపుటి - 22 | సంచిక 242 | వెల - 7 | పేజీలు - 12 - 8

Published from Hyderabad, Vijayawada Circulated from TS and AP.. Hyderabad, Karimnagar, Khammam, Mahabubnagar, Nalgonda, Nizamabad, Warangal, Vijayawada, Guntur, Ongole, Nellore, Tirupathi, Kadapa, Ananthapur, Kurnool, Tadepalligudem, Rajahmundry, Visakhapatnam, Srikakulam

## కనుమరుగవుతున్న కళలకు కొత్త జీవం


12 నినాదం

కనుమరుగవుతున్న కళలకు కొత్త జీవం

కళాకారుడు బతికితే కళ బతుకుతుంది

కళ బతికితే మన సంస్కృతి చిరస్థాయిగా నిలుస్తుంది

సహజ రంగుపత్తి, ఖాదీ పునరుద్ధరణే నా జీవిత ధ్యేయం

రమేష్ రామనాథం

**కళాకారుడు బతికితే కళ బతుకుతుంది. కళ బతికితే మన సంస్కృతి చిరస్థాయిగా నిలుస్తుంది.**

**సహజ రంగుపత్తి, ఖాదీ పునరుద్ధరణే నా జీవిత ధ్యేయం : రమేష్ రామనాథం**

సంప్రదాయాన్ని కాపాడటం అంటే కేవలం గతాన్ని గుర్తు చేసుకోవడం కాదుబీ భవిష్యత్తుకు బలమైన పునాది వేయడం. ఈ భావనను తన జీవిత ధ్యేయంగా మలచుకున్న వ్యక్తి రమేష్ రామనాథం. మూడు దశాబ్దాలకు పైగా హస్తకళలు, హ్యాండ్లూమ్స్, సహజ రంగులు, సహజ నారలు, ఖాదీ రంగాల్లో పరిశోధన చేస్తూ, కనుమరుగవుతున్న భారతీయ కళాసంపదకు పునర్జీవం పోస్తున్న కళా పునరుద్ధరణ వేత్తగా ఆయన ప్రత్యేక గుర్తింపు పొందారు. 1924లో బ్రిటిష్ రాజవంశం చేత అత్యున్నత గౌరవం పొందిన నేతకారుడు రామలింగం వారసత్వాన్ని కొనసాగిస్తూ, భారతీయ హస్తకళల వైభవాన్ని తిరిగి నిలబెట్టాలనే సంకల్పంతో రామనాథం తన ప్రయాణాన్ని కొనసాగిస్తున్నారు. ఖాదీ సంప్రదాయ ప్రక్రియల పునరుద్ధరణ, సహజ రంగు పత్తి పరిరక్షణ, చెరియాల్ బొమ్మల పునరుజ్జీవనం, ఔరంగాబాద్లో నాలుగు శతాబ్దాల చరిత్ర కలిగిన చేతి కాగితం పరిశ్రమ పునరుద్ధరణ వంటి అనేక విశిష్ట కార్యక్రమాలకు ఆయన నాయకత్వం వహించారు. 12

# విద్యతో వేల కుటుంబాలకు వెలుగు..

# సేవతో సమాజానికి అండ

## రాజకీయాల్లోనూ తన ముద్ర వేయాలనుకున్న ఆల్‌ఫోర్స్ నరేందర్‌రెడ్డి”



*తెలంగాణ విద్యారంగంలో “ఆల్‌ఫోర్స్” అనే పేరు వినగానే గుర్తుకొచ్చేది క్రమశిక్షణ, ఫలితాలు, గ్రామీణ విద్యార్థులకు అవకాశాలు, మధ్యతరగతి కుటుంబాలకు నమ్మకం. ఆ నమ్మకానికి రూపం ఇచ్చిన వ్యక్తే ఆల్‌ఫోర్స్ విద్యా సంస్థల అధినేత వి. నరేందర్ రెడ్డి*

*ఒక సాధారణ విద్యాసేవకుడిగా ప్రారంభమైన ఆయన ప్రయాణం.. వేలాది మంది విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దిన విద్యా సంస్కర్తగా ఎదిగి.. చివరకు రాజకీయాల్లో కూడా తనదైన పాత్ర పోషించాలని ప్రయత్నించిన నాయకుడిగా మారింది. నరేందర్ రెడ్డి కథ కేవలం ఒక విద్యాసంస్థ అధినేత విజయగాథ కాదు.. అది కష్టపడి ఎదిగిన ఒక సాధారణ మనిషి సమాజానికి తిరిగి ఇచ్చిన ఋణగాథ.*

**బిజిగిరి శ్రీనివాస్, ఎడిటర్ (నినాదం)**

విద్యను వ్యాపారంగా కాకుండా బాధ్యతగా.. తెలంగాణలో ముఖ్యంగా ఉత్తర తెలంగాణ ప్రాంతాల్లో ఒకప్పుడు ఉన్నత విద్య అంటే హైదరాబాద్‌కి వెళ్లాల్సిన పరిస్థితి ఉండేది. అలాంటి సమయంలో స్థానిక విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించాలని సంకల్పించి “ఆల్‌ఫోర్స్” విద్యాసంస్థలను నిర్మించారు నరేందర్ రెడ్డి. ఇంటర్మీడియట్, ఈఎంసెట్, ఐఐటీ, నీట్ వంటి పోటీ పరీక్షల్లో గ్రామీణ నేపథ్యం ఉన్న



విద్యార్థులు కూడా జాతీయ స్థాయిలో రాణించాలనే లక్ష్యంతో ప్రత్యేక శిక్షణా విధానాన్ని తీసుకొచ్చారు.ఆయన ఆధ్వర్యంలో వేలాది మంది విద్యార్థులు డాక్టర్లు, ఇంజినీర్లు, శాస్త్రవేత్తలు, సివిల్ సర్వెంట్లు అయ్యారు. తెలంగాణలోని అనేక కుటుంబాల్లో “మా బిడ్డ భవిష్యత్తు ఆల్‌ఫోర్స్ వల్ల మారింది” అనే మాట ఇప్పటికీ వినిపిస్తుంటుంది.




### గ్రామీణ ప్రతిభకు వేదిక

నరేందర్ రెడ్డి ప్రత్యేకత ఏమిటంటే... నగరాల్లో చదివే ధనిక పిల్లలకే కాదు, పల్లెల్లో ఉన్న సాధారణ రైతు, కూలీ కుటుంబాల పిల్లలకు కూడా అవకాశాలు కల్పించడం. మెరిట్ ఉన్న పేద విద్యార్థులకు ఫీజు రాయితీలు, స్కాలర్‌షిప్‌లు, ఉచిత కోచింగ్‌లు ఇచ్చి అనేక మందికి అండగా నిలిచారు. కరోనా సమయంలో కూడా విద్యార్థుల ఫీజుల విషయంలో మానవీయ దృక్పథంతో వ్యవహరించారని అనేక మంది తల్లిదండ్రులు గుర్తుచేసుకుంటుంటారు.

కొన్ని ప్రాంతాల్లో విద్యార్థులకు ఉచిత పుస్తకాలు, స్టడీ మెటీరియల్ పంపిణీ చేయడం వంటి కార్యక్రమాలు కూడా నిర్వహించారు. సేవా కార్యక్రమాల్లోనూ ముందుండే వ్యక్తిత్వం విద్యారంగంతో పాటు సామాజిక సేవలో కూడా నరేందర్ రెడ్డి చురుకుగా వ్యవహరించారు.

**రక్తదాన శిబిరాలు, విద్యార్థుల ఆరోగ్య శిబిరాలు, ప్రకృతి విపత్తుల సమయంలో ఆర్థిక సహాయం, పేద కుటుంబాలకు చేయూత వంటి కార్యక్రమాల్లో ఆయన సంస్థ తరచూ కనిపించేది.**

ప్రత్యేకించి గ్రామీణ యువతకు కెరీర్ గైడెన్స్ కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా ఉద్యోగ అవకాశాలపై అవగాహన కల్పించారు. “విద్యార్థి జీవితమే దేశ భవిష్యత్తు” అనే భావనతో ఆయన పనిచేశారనే అభిప్రాయం చాలా మందిలో ఉంది.

### రాజకీయాల్లోకి అడుగు.. సేవను మరింత విస్తరించాలనే ఆశయం

**సమాజంలో విద్య ద్వారా మార్పు తీసుకొచ్చిన నరేందర్ రెడ్డి.. రాజకీయాల ద్వారా మరింత విస్తృత స్థాయిలో సేవ చేయాలనే ఆలోచనతో రాజకీయ రంగప్రవేశం చేశారు. తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ తరపున ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీ చేయడం ద్వారా తన సామాజిక దృష్టిని రాజకీయాల్లోనూ కొనసాగించాలని ప్రయత్నించారు. ఆ ఎన్నికల్లో ఆయన ఓటమి పాలైనప్పటికీ... అది ఆయన ఉత్సాహాన్ని తగ్గించలేదని ఆయన అనుచరులు చెబుతుంటారు. ఎన్నికల్లో గెలుపోటములు సహజమని... కానీ సమాజానికి సేవ చేయాలనే తపన మాత్రం ఆగదని ఆయన పలుమార్లు పేర్కొన్నారని సన్నిహితులు గుర్తుచేస్తున్నారు.**

### ఓటమి వచ్చినా.. ఒదగని వ్యక్తిత్వం

ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఆశించిన ఫలితం రాకపోయినా నరేందర్ రెడ్డి ప్రజల మధ్య తన సంబంధాలను కొనసాగించారు. ఎన్నికల సమయంలో విద్యావేత్తగా ఆయనకు వచ్చిన గౌరవం, మేధావుల్లో ఉన్న ఆదరణ ప్రత్యేకంగా కనిపించిందని రాజకీయ విశ్లేషకులు చెబుతుంటారు. ఆయన ప్రయాణం ఒక విషయాన్ని స్పష్టం చేస్తోంది.

**“విద్య ద్వారా సమాజాన్ని మార్చగలిగిన వ్యక్తి... రాజకీయాల్లోనూ విలువలతో ముందుకు రావచ్చు” అని.**



### ఆల్‌ఫోర్స్ అనే బ్రాండ్ వెనుక..

నేడు ఆల్‌ఫోర్స్ కేవలం ఒక విద్యాసంస్థ కాదు.
అది వేలాది మంది విద్యార్థుల కలలకి చిరునామా.
అనేక కుటుంబాల ఆశలకి ఆధారం.
ఉత్తర తెలంగాణ విద్యా చరిత్రలో ఒక ప్రత్యేక అధ్యాయం.
ఆ అధ్యాయం వెనుక నిలిచిన వ్యక్తి నరేందర్ రెడ్డి..
ఒక విద్యాసేవకుడు..
ఒక నిర్వాహకుడు..
ఒక సామాజికవేత్త..
రాజకీయాల్లో కూడా తనదైన ముద్ర వేయాలని ప్రయత్నిస్తున్న వ్యక్తి.
గెలుపోటములు జీవితంలో భాగమే కావచ్చు...
కానీ వేలాది మంది జీవితాల్లో వెలుగు నింపిన వ్యక్తుల పేర్లు మాత్రం కాలం చెరపలేవు.

---

## తెలంగాణ ఉద్యమకారులకు తగిన గుర్తింపు

- జూన్ 4న అఖిలపక్ష భేటీ జరపాలని నిర్ణయం
- కేశవరావు కమిటీ తొలి భేటీ



**హైదరాబాద్,మే30(నినాదం):**

తెలంగాణ ఉద్యమకారుల గుర్తింపు, గౌరవం కోసం ప్రభుత్వం నియమించిన కమిటీ శనివారం డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ రాష్ట్ర సచివాలయంలో ఛైర్మన్ డా. కె. కేశవరావు అధ్యక్షతన సమావేశం అయ్యింది. తెలంగాణ ఉద్యమకారుల గుర్తింపు, గౌరవం కోసం ప్రభుత్వం ఈ నెల 15వ తేదీన జివో .679 జారీ చేసింది. 2

## ఎసిబికి వలలో సైబర్ సెక్యూరిటి ఇన్‌స్పెక్టర్

**రూ.4 లక్షల లంచం తీసుకుంటుండగా పట్టివేత**

**రూ.9 లక్షల లంచం తీసుకుంటుండగా పట్టివేత**



**హైదరాబాద్,మే30(నినాదం):**

సైబర్ నేరగాళ్ల ఆట కట్టించాల్సిన పోలీసే అడ్డంగా లంచం తీసుకుంటూ ఏసీబీ వలలో చిక్కాడు. తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరోలో ఇన్‌స్పెక్టర్‌గా పనిచేస్తున్న బత్తుల మహేందర్ లంచం తీసుకుంటూ రెడ్ హ్యాండెడ్ పట్టుబడ్డాడు. ఒక సైబర్ మోసం కేసులో బాధితుడి కుటుంబ సభ్యులను ఇరికించకుండా ఉండాలంటే... ఏకంగా 9 లక్షల రూపాయలు లంచం ఇవ్వాలని ఇన్‌స్పెక్టర్ మహేందర్ డిమాండ్ చేశాడు.

# మోటర్లకు మీటర్లు పెడితే ఎన్నికల్లో పోటీచేయను

**ఉచిత విద్యుత్ ఆపేసినా రాజకీయాల నుంచి తప్పకుంటా**

**లేకుంటే బిఆర్‌ఎస్ రాజకీయాల నుంచి తప్పుకుంటుందా**

రైతుల ముసుగులో లబ్ధికి కెసిఆర్ రాజకీయ ఎత్తుగడలు

- ధాన్యం కొనుగోళ్లలో కేంద్రం తీరు దుర్మార్గం
- కొనకపోతే బిజెపి ఎంపిల ఇళ్లముందు ధాన్యం పోస్తాం
- హరీష్‌రావు భవిష్యత్తు ఆయన చేతుల్లోనే లేదు
- మహేశ్ గౌడ్‌ది నాది విన్నింగ్ కాంబినేషన్
- మీడియా చిట్‌చాట్‌లో సిఎం రేవంత్ రెడ్డి


2

**హైదరాబాద్,మే30(నినాదం):**

తెలంగాణలో వ్యవసాయానికి 24 గంటల ఉచిత విద్యుత్ నిలిపివేసినా, మోటార్లకు మీటర్లు పెట్టినా తాము ఎన్నికల్లో పోటీ చేయబోమని, ఈ సవాల్‌కు బీఆర్ఎస్ సిద్ధమా అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రశ్నించారు. శనివారం ఆయన మీడియాతో చిట్ చాట్ చేస్తూ.. రాజకీయ లబ్ది కోసమే కేసీఆర్ రైతుల ముసుగులో లైఫ్ లైన్ కోసం ప్రయత్నిస్తున్నారని విమర్శించారు. దేశంలోనే తొలిసారిగా రైతుల కోసం ప్రత్యేకంగా 'రైతు డిస్కం' ఏర్పాటు చేశామని, దీనివల్ల ప్రభుత్వానికి తక్కువ ధరకే విద్యుత్ కొనుగోలు చేసే వెసులుబాటుతో పాటు జవాబుదారీతనం పెరుగుతుందని స్పష్టం చేశారు. భారత రాష్ట్ర సమితికి సీఎం రేవంత్‌రెడ్డి సవాల్ విసిరారు. మోటార్లకు మీటర్లు పెడితే, రైతులకు ఉచిత విద్యుత్ నిలిపివేస్తే.. తాము ఎన్నికల్లో పోటీ చేయబోమన్నారు. తాము ఉచిత విద్యుత్ కొనసాగిస్తే.. బీఆరఎస్ ఎన్నికలకు దూరంగా ఉంటుందా అని సిఎం రేవంత్ సవాల్ విసిరారు.

## సింగూర్ ఎఫ్‌టీఎల్‌లో భూకబ్జాల కలకలం

**ఉమ్మడి విచారణ జరిపి అక్రమాలపై చర్యలు తీసుకోవాలి**

**ఆందోల్ మాజీ ఎమ్మెల్యే క్రాంతి కిరణ్**



**సంగారెడ్డి, మే30 (నినాదం):**

సింగూర్ ప్రాజెక్ట్ మరమ్మత్తుల కోసం అధికారులు నీటిని పూర్తిగా ఖాళీ చేసిన పరిస్థితిని ఆసరాగా చేసుకుని, వటపల్లి మండలం కాదిరాబాద్ శివారులోని ముంపు ప్రాంత (ఎఫ్‌టిఎల్) పరిధిలో భారీ స్థాయిలో అక్రమ ఆక్రమణలు జరుగుతున్నాయని మాజీ ఎమ్మెల్యే క్రాంతి కిరణ్ ఆరోపించా రు. మంత్రి దామోదర రాజనర్సింహ గారి బావమరిది అనిల్ రెడ్డి ప్రభుత్వ భూముల ను ఆక్రమిస్తూ, చెరువుల కట్టలను ధ్వంసం చేస్తూ, నిబంధనలకు విరుద్ధంగా అక్రమ

## పట్టణ పేదలకు పెద్దన్న రేవంత్ రెడ్డి కానుక

- తొలి విడతగా లక్ష, మలి విడత మరో లక్ష ఇళ్ల నిర్మాణం
- ఏడాదిలోగా లక్ష ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి ప్రణాళిక
- పేదవాని గుమ్మం వద్దకు ప్రజా ప్రభుత్వ పథకాలు
- ఇంటిగ్రేటెడ్ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలకు శంకుస్థాపన
- రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార శాఖ మంత్రి పొంగులేటి


2

**హైదరాబాద్,మే30(నినాదం):**

పట్టణ పేదల జీవనోపాధికి ఇబ్బంది లేకుండా వారు నివసించే ప్రాంతాల పరిధిలోనే అధునాతనమైన ఇందిరమ్మ ఇళ్లను కట్టి ఇస్తామని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి హామీ ఇచ్చారు. త్వరలో క్యూర్ పరిధిలో తొలివిడతగా

## ఫిర్యాదుదారులకు అందుబాటులో పోలీసులు

- పనితీరు మెరుగు పర్చుకుని సాగాలి
- టెక్నికల్ సేవల కోసం డిజిపి టెక్ టీమ్ ఏర్పాటు
- పోలీస్ అధికారులతో డిజిపి ఆనంద్ సమీక్ష

2

**హైదరాబాద్,మే30(నినాదం):**

ఫిర్యాదుదారుల కోసం పోలీసులు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండాలని డీజీపీ ఆనంద్ సూచించారు. సీసీటీఎనఎస్ వ్యవస్థ పనితీరు సరిగా లేకపోవడంపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇన్‌స్పెక్టర్ల నుంచి ఎస్పీలు, పోలీస్ కమిషనర్ల వరకు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించిన డీజీపీ, పాత పద్ధతులను విడిచిపెట్టి ప్రజలకు మెరుగైన సేవలు అందించడంలో ముందుండాలని ఆదేశించారు.

## ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి అరుదైన ఘనత

**దేశంలోనే తొలిసారిగా పిఎం సేతు పథకం అమలు**



**అమరావతి,మే30(నినాదం):**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి అరుదైన ఘనత లభించింది. దేశంలోనే తొలిసారిగా పిఎం సేతు పథకం అమలు చేయనున్న రాష్ట్రంగా ఏపీ నిలిచింది. ఈ మేరకు కేంద్ర నైపుణ్యాభివృద్ధి మంత్రిత్వ శాఖ జాతీయ స్టీరింగ్ కమిటీ సమావేశంలో కీలక నిర్ణయం తీసుకుంది.

## మోసపు హామీలతో గద్దెనెక్కి దగా

- కాంగ్రెస్ పాలనలో రైతులు మోసపోయారు
- బిజెపి ప్రజల్లోకి వెళితే తప్ప ప్రభుత్వం మేల్కోలేదు
- కేంద్రాన్ని విమర్శించడం తప్ప చేసిందేమీ లేదు
- మీడియా సమావేశంలో మండిపడ్డ కిషన్ రెడ్డి


2

**హైదరాబాద్,మే30(నినాదం):**

మార్పు పేరుతో దొంగ మాటలు చెప్పి కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందని.. తెలంగాణ రైతాంగం పట్ల నిర్లక్ష్యంగా నిస్సిగ్గుగా వ్యవహరిస్తుందని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. శనివారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. దేశంలో ఎక్కడ లేని విధంగా దళారులు, ప్రభుత్వం, రైస్ మిల్లర్ల చేతిలో రైతులు విలవిల్లాడుతున్నారని తెలిపారు. ఈ ప్రభుత్వం చేతకాని తనం వల్ల రైతులు ఇబ్బందులు పడుతున్నారని విమర్శించారు. మంత్రులు ఏసీ రూముల్లో గడిపారని.. తమ ఎంపీలు, ఎమ్మెల్యేలు రైతుల దగ్గరికి వెళ్ళే వరకు మేలుకోలేదన్నారు. కేంద్ర ప్రభుత్వ విధానం గతంలో ఎలా ఉండేదో ఇప్పుడు అలానే ఉందని విమర్శించారు.

# పట్టణ పేదలకు పెద్దన్న రేవంత్ రెడ్డి కానుక

మంజూరు చేసిన లక్ష ఇళ్లకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతులమీదుగా శంకుస్థాపన చేయడమేగాక ఏడాది తిరిగిలోగా వాటి నిర్మాణాలు పూర్తయ్యేలా చర్యలు చేపడతామని స్పష్టం చేశారు. శనివారం నాడు బంజారాహిల్స్‌లో నిర్మించబోయే ఇంటిగ్రేటెడ్ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల సముదాయానికి మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి సహచర మంత్రులు పొన్నం ప్రభాకర్, మహ్మద్ అజారుద్దీన్‌లతో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటైన సభలో ముఖ్యఅతిధిగా పాల్గొన్న మంత్రి పొంగులేటి మాట్లాడారు. గత బిఆరఎస్ ప్రభుత్వం వలే ప్రజలు ఒకచోట ఇళ్లు 30`40 కిలో మీటర్ల అవతల ఉండేలా చేయబోమని , ప్రతి నియోజకవర్గాన్ని ఒక య నిట్ గా తీసుకొని ఏ నియోజకవర్గ ప్రజలకు ఆ నియోజకవర్గంలోనే ఇళ్లు నిర్మిస్తామని ఇది పేదలకు పెద్దన్న , ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కానుకగా అందిస్తామని అన్నారు. రాష్ట్రంలో పేదవాని గుమ్మం వద్దకే ప్రజా ప్రభుత్వ పథకాలు చేరేలా కృషి చేస్తున్నామన్నారు. స్టాంప్స్ / రిజిస్ట్రేషన్ , సర్వే తదితర శాఖలు ఒకే చోట అందుబాటులోకి తెచ్చేలా ఈ సమీకృత భవనాల నిర్మాణం చేపడుతున్నామని వివరించారు. తమ ప్రభుత్వం తీసుకువచ్చిన సంస్కరణలలో భాగంగా 3 కార్పొరేషన్ల పరిధిలోని 13 సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలను ప్రైవేటు రంగానికి ధీటుగా కార్పొరేట్ తరహాలో అందుబాటులోకి తీసుకువస్తున్నామని చెప్పారు. అంతేగాక ప్రభుత్వానిపై ఈ నిధుల భారం పడకుండా రియల్ ఎస్టేట్ నిర్మాణరంగంలో ప్రసిద్ధమైన సంస్థలకు నిర్మించే బాధ్యత అప్పగిస్తున్నామన్నారు. మరి కొద్ది నెలల్లో ఇక్కడ ఫినిక్స్ సంస్థ 30వేల చదరపు అడుగుల్లో ఈ భవనాన్ని పూర్తి చేసి ఇస్తుందని వెల్లడించారు. బంజారాహిల్స్ సమీకృత భవనంలో ఎస్.ఆర్. నగర్, బంజారాహిల్స్, గోల్కొండ సబ్ రిజిస్ట్రార్ ఆఫీసులు , డిఐజి కార్యాలయం, రిజిస్ట్రార్ ఆఫ్ చిట్స్ ` గోల్కొండ కార్యాలయాలు వస్తాయని వీటివలన ఈ ప్రాంత ప్రజలకు మరిన్ని ఉద్యోగ, వ్యాపార సౌకర్యాలు కలుగుతాయన్నారు. వందలాది సంవత్సరాలుగా ఈ ప్రాంతంలో నమాజ్‌చేసుకుంటున్న ముస్లిం సోదరులకు ఏటా రెండు సార్లు నమాజు కార్యక్రమం నిర్వహించుకునేలా అధికారులను ఆదేశించామని ప్రకటించారు. కార్యక్రమానికి స్థానిక ఎమ్మెల్యే దానం నాగేందర్ అధ్యక్షత వహించగా ఎంపీ అనీల్ యాదవ్, ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్, ఎమ్మెల్యే నవీన్ యాదవ్, స్టాంప్స్ / రిజిస్ట్రేషన్ ప్రత్యేక కార్యదర్శి రాజీవ్ గాంధీ హనుమంతు పాల్గొన్నారు.

## పాలకులే హంతకులుగా మారుతున్నారు

**అభిషేక్ బెనర్జీపై దాడిని ఖండించిన మమతా బెనర్జీ**

కోల్‌కతా, నినాదం: తృణమూల్ కాంగ్రెస్ ఎంపీ, జాతీయ ప్రధాన కార్యదర్శి అభిషేక్ బెనర్జీపై దాడి జరగడంపై ఆ పార్టీ అధినేత్రి మమతా బెనర్జీ బీజేపీపై తీవ్ర విమర్శలు గుప్పించారు. 'పాలకులు హంతకులుగా మారుతున్నారు. బీజేపీకి ఇది సిగ్గుచేటు' అంటూ సామాజిక మాధ్యమం 'ఎక్స'లో మండిపడ్డారు. 'అసెంబ్లీ ఎన్నికల సమయంలో చెలరేగిన హింసాత్మక ఘటనల్లో బాధితుడైన సంజు కర్మాకర్ కుటుంబాన్ని పరామర్శిస్తానని ఇచ్చిన మాటకు అభిషేక్ బెనర్జీ కట్టుబట్టారు. సోనార్‌పూర్ వెళ్లారు. బీజేపీ దన్నుతో కొందరు దుండగులు మా జాతీయ ప్రధాన కార్యదర్శిపై అమానుషంగా దాడి చేశారు. అయినప్పటికీ ఆయన బీజేపీ గూండాల దాడిలో నష్టపోయిన కుటుంబానికి అండగా నిలిచారు. కనికరంతో కూడిన రాజకీయాలకూ, విద్వేషంతో కూడిన రాజకీయాలకు ఉన్న తేడా ఇదే. సువేందు హయాంలో చోటుచేసుకుంటున్న బెదిరింపులు, హింస, ప్రతీకార రాజకీయాలు మరోసారి ఇవాళ బహిర్గతమయ్యాయి' అని ఆ ట్వీట్‌లో మమత పేర్కొన్నారు. ఎన్నికల సమయంలో జరిగిన హింసాత్మక ఘటనల్లో భాదితులను పరామర్శించేందుకు సోనార్‌పూర్ వెళ్లిన అభిషేక్‌పై స్థానికులు రాళ్లు, కోడిగుడ్లు, చెప్పులు విసిరారు. కొందరు ఆయనపై చేయి చేసుకున్నారు. 'దొంగ' అంటూ నినాదాలు చేస్తూ దాడికి దిగారు. ఆ సమయంలో హెల్మెట్ ధరించిన అభిషేక్‌కు భద్రతా సిబ్బంది రక్షణగా నిలిచారు.


తెలంగాణ ప్రభుత్వము
**జిల్లా కలెక్టర్ వారి కార్యాలయము (భూసేకరణ)**
నాగర్‌కర్నూల్ జిల్లా

నం.G2/598/2026
Gaz. No.78/2026 తేది: 14.05.2026

**భూసేకరణ, పునరావాస, పునఃస్థాపనలో పారదర్శకత మరియు సముచిత నష్టపరిహార హక్కు చట్టము 2013 (చట్టం 30/2013) సెక్షన్ 11(1) మరియు తెలంగాణ రాష్ట్ర భూసేకరణ, పునరావాస, పునఃస్థాపనలో పారదర్శకత మరియు సముచిత నష్టపరిహార నియమావళి 2014 రూల్ 19(1) ప్రకారము**

**ఫారం-6**

ప్రాథమిక ప్రకటన

నాగర్ కర్నూల్ జిల్లా **బల్మూర్** మండలంలోని **బల్మూర్** గ్రామము వద్ద **అచ్చంపేట్** ఎత్తిపోతల పథకము క్రింద **ఉమమహేశ్వర రిజర్వాయర్** నిర్మాణ నిమిత్తము **బల్మూర్** గ్రామ పరిధి నందు ఈ క్రింది షెడ్యూల్‌లో ఉదహరించిన **ఎ.211.11** గుంటలు/ సెంట్లు భూమి ప్రజా ప్రయోజనార్థం అనగా **అచ్చంపేట్ ఎత్తిపోతల పథకం క్రింద ఉమమహేశ్వర రిజర్వాయర్** నిర్మాణ నిమిత్తము నిమిత్తం సేకరించవలసిన అవసరం ఉన్నదని **ప్రత్యేక ఉప కలెక్టరు (భూసేకరణ) యం.జి.ఎల్.ఐ.యస్.పి యూనిట్-1 నాగర్ కర్నూల్** గారు భావిస్తున్నారు. కాబట్టి **ఎ॥లు 211.11 గు॥** భూమి **అచ్చంపేట్ ఎత్తిపోతల పథకం క్రింద ఉమమహేశ్వర రిజర్వాయర్** నిర్మాణ నిమిత్తము భూసేకరణ ద్వారా సేకరించుటకు గాను ప్రాథమిక ప్రకటన చేయడమైనది. సేకరించడానికి నిర్ధారించిన భూముల వివరాలు సంక్షిప్తంగా క్రింది ప్రకారం గలవు.

షెడ్యూల్

గ్రామము: బల్మూర్ మండలం : బల్మూర్ జిల్లా: నాగర్ కర్నూల్

| క్ర.సం. | సర్వే నం./సబ్ డి. నం. | పట్టా/ఇనాం మొదలైనవి | భూవర్గీకరణ మెట్ట/తరి/బీడు | సేకరించబడు విస్తీర్ణం ఎ./గుంటలు | పట్టాదారు పేరు, అనుభవదారు పేరు మరియు ఏవైనా హక్కులు గల ఇతర వ్యక్తులు | సరిహద్దులు ఉ | ద | తూ | ప | చెట్లు | | నిర్మాణములు | |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| 1 | 2 | 3 | 4 | 5 | 6 | 7 | 8 | 9 | 10 | 11 | 12 | 13 | 14 |
| 1 | 237 | ప్రభుత్వ భూమి | మెట్ట | 93.26 | ప్రభుత్వ భూమి మరియు శిఖం | 233 | 415 | 238 | 461 | మామిడి టేకు | 64 92 | బోరు | 3 |
| 2 | 351 | ప్రభుత్వ భూమి | మెట్ట | 72.17 | కుంట ప్రభుత్వ భూమి మరియు శిఖం | 350 | 353 | 345 | 384 | లేవు | లేవు | లేవు | లేవు |
| 3 | 270 | ప్రభుత్వ భూమి | మెట్ట | 10.08 | ప్రభుత్వ భూమి మరియు శిఖం | 269 | 342 | 278 | 347 | లేవు | లేవు | లేవు | లేవు |
| 4 | 371 | ప్రభుత్వ భూమి | మెట్ట | 7.01 | కుంట ప్రభుత్వ భూమి మరియు శిఖం | 385 | 370 | 373 | 54 | లేవు | లేవు | లేవు | లేవు |
| 5 | 298 | ప్రభుత్వ భూమి | మెట్ట | 18.22 | ప్రభుత్వ భూమి మరియు శిఖం | 297 | 299 | 299 | 282 | లేవు | లేవు | లేవు | లేవు |
| 6 | 373 | లావుణి పట్టా | మెట్ట | 4.01 | పాత్కుల బాలకిష్టమ్మ భర్త కుర్మయ్య (0.20) పాత్కుల దేవయాన భర్త బాలస్వామి (0.19) పాత్కుల సర్వమ్మ భర్త పి.రాములు (0.20) ప్రభుత్వ భూమి మరియు శిఖం (2.22) | 385 | 374 | 379 | 371 | లేవు | లేవు | లేవు | లేవు |
| 7 | 428 | ప్రభుత్వ భూమి | మెట్ట | 1.01 | ప్రభుత్వ భూమి మరియు శిఖం | 429 | 423 | 418 | 427 | లేవు | లేవు | లేవు | లేవు |
| 8 | 291 | లావుణి పట్టా | మెట్ట | 4.15 | మిర్యాల రామనథం తండ్రి నర్సింహులు (0.29) మిర్యాల యాదగిరి స్వామి తండ్రి నర్సింహ్మయ్య (0.30) మిర్యాల నరేష్ తండ్రి ప్రభాకర్ (1.04) వై.విశ్వనాథం తండ్రి మల్లయ్య (1.03) మిర్యాల నరేష్ కుమార్ తండ్రి బాలయ్య (0.29) | 292 | 292 | 298 | 292 | లేవు | లేవు | లేవు | లేవు |
| | | మొత్తం | | 211.11 | | | | | | | | | |

భూసేకరణ, పునరావాస, పునఃస్థాపనలో పారదర్శకత మరియు సముచిత నష్టపరిహార హక్కు చట్టము 2013 (చట్టం 30/2013) సెక్షన్ 11(1) మరియు తెలంగాణ రాష్ట్ర భూసేకరణ, పునరావాస, పునఃస్థాపనలో పారదర్శకత మరియు సముచిత నష్ట పరిహార నియమావళి 2014 రూల్ 19 (1)ని అనుసరించి సంబంధిత వ్యక్తులందరి దృష్టికి ఇట్టి విషయాన్ని తెస్తూ ఈ ప్రకటన జారీ చేయడమైనది.

సదరు చట్టంలోని సెక్షన్ 12 లో గల అధికారాలను అనుసరించి జిల్లా కలెక్టర్ నాగర్ కర్నూల్ గారు, ప్రత్యేక ఉప కలెక్టరు, యం.జి.ఎల్.ఐ.యస్.పి., యూనిట్-1 నాగర్ కర్నూల్ మరియు వారి సిబ్బందికి సదరు భూమిలో ప్రవేశించి సర్వే మరియు ఇతర పనులు చేపట్టుటకు అధికారమివ్వనైనది. ఇట్టి భూసేకరణకు అవసరమైన భూముల యొక్క నక్షా సదరు కార్యాలయము నందు కార్యాలయపు పనివేళలలో పరిశీలించవచ్చును.

సదరు చట్టంలోని సెక్షన్ 11(4) ననుసరించి జిల్లా కలెక్టరు గారి అనుమతి లేకుండా షెడ్యూల్‌లో ప్రకటించిన భూములకు సంబంధించి క్రయ, విక్రయాలు లేదా ఏవిధమైన లావాదేవీలు జరుపరాదని తెలియ చేయడమైనది.

సెక్షన్ 26(3)ననుసరించి నిర్దేశిత నష్టపరిహరము సంబంధిత భూ నిర్వాసితులు మరియు అధికారుల సంప్రదింపుల అనంతరం నిర్ణయం తీసుకోవడం జరిగినది.

సదరు చట్టంలోని సెక్షన్ 15 ననుసరించి ప్రతిపాదిత భూసేకరణ పై ఏమైన ఆభ్యంతరములుగాని, ఆక్షేపణలు గాని ఉన్న యెడల సంబంధిత - వ్యక్తులు ఈ ప్రకటన ప్రచురించబడిన తేది నుండి 60 (అరువది) దినములలోగా ప్రత్యేక ఉప కలెక్టరు, యం.జి.ఎల్.ఐ.యస్.పి., యూనిట్ -1 నాగర్ కర్నూల్ గారి ఎదుట అభ్యర్థనలు దాఖలు చేసుకోనవచ్చును.

భూసేకరణ తల పెట్టిన భూమిలో బొగ్గు, ఇనుము, స్టీల్ మరియు ఇతర ఖనిజములు ఇట్టి భూములలో లేదా కొంత భాగములో లభ్యమైనచో, ఆ ఖనిజాలు ప్రాజెక్టు నిర్మాణమునకు ఉపయోగమున్న పక్షములో, వాటిని స్వీకరించబడును. లేనిచో సేకరించబడవు.

పైన చూపిన భూమిని భూసేకరణ చేయు భూముల యొక్క ప్లాన్ ఏదైనా పని దినములలో మరియు కార్యాలయ పని వేళలలో భూసేకరణ అధికారి మరియు ప్రత్యేక ఉప కలెక్టర్ కార్యాలయము, యూనిట్-1 నాగర్ కర్నూల్ నందు పరిశీలించుకొను నిమిత్తం అందుబాటులో ఉండును.

ఇట్టి ప్రతిపాదించిన భూసేకరణ తెలంగాణ ప్రభుత్వము నీటిపారుదల శాఖ **G.O.Ms.No. 42,** తేది.11.11.2025 ద్వారా భూసేకరణ, నష్టపరిహారము, పునరావాస, పునరుపాధి కల్పన చట్టము, 2013 లోని అధ్యాయము- II మరియు అధ్యాయము-III అనగా సామాజిక ప్రభావిత అధ్యాయము మరియు ఆహార భద్రత నుండి మినహాయింపును ఇవ్వడము జరిగినది.

సం/- స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ (భూ.సే), యూనిట్-1, యం.జి.ఎల్.ఐ.యస్.పి., నాగర్‌కర్నూల్.
సం/- అదనపు కలెక్టర్, నాగర్‌కర్నూల్.
సం/- జిల్లా కలెక్టర్, నాగర్‌కర్నూల్.

DIPR RO No.266/LA-PP-Advt/PUB/2026-27


## ఫిర్యాదుదారులకు అందుబాటులో పోలీసులు

ప్రతి పోలీస్ అధికారి క్రమశిక్షణతో వ్యవహరించాలని స్పష్టం చేశారు.ప్రస్తుత అవసరాలకు అనుగుణంగా గ్రేహౌండ్స్, ఎసఐబి విభాగాలను పునర్ వ్యవస్థీకరించాల్సిన అవసరం ఉందని డీజీపీ తెలిపారు. అలాగే సైబర్ క్రై మ్, డ్రగ్స్ నియంత్రణపై ప్రతి అధికారి కట్టుబడి పనిచేయాలని సూచించారు. త్వరలో ట్రాఫిక్ మేనేజ్‌మెంట్ అండ్ రోడ్ సేఫ్టీ బ్యూరో, ఫుడ్ అడల్టేషన్ వింగ్, విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ వింగ్‌ను ఏర్పాటు చేయనున్నట్లు డీజీపీ వెల్లడించారు. జూనియర్లు సీనియర్లకు గౌరవం ఇవ్వాలని, పరస్పర సమన్వయంతో పనిచేయాలని ఆయన సూచించారు. టెక్నికల్ సేవల కోసం ప్రత్యేకంగా డీజీపీ టెక్ టీమ్‌ను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ప్రతి జిల్లా ఎస్పీ, పోలీస్ కమిషనర్లు క్రైమ్ రివ్యూ తప్పకుండా నిర్వహించాలని, యూనిట్ హెడ్ అధికారులు ఆకస్మిక తనిఖీలు చేయాలని డీజీపీ ఆనంద్ ఆదేశించారు.

## మోసపు హామీలతో గద్దెనెక్కి దగా

రైతుల దగ్గర నుంచి కేంద్రం నేరుగా కొనదు.. మీ దద్దమ్మ తనం కేంద్రం మీద మోపుతున్నారని మండిపడ్డారు. దొడ్డు బియ్యం పండించే రైతుల పరిస్థితి ఏందని ప్రశ్నించారు. బీఆరఎస్, కాంగ్రెస్ రైతులతో ఆడుకుంటున్నాయని.. ఈ ప్రభుత్వానికి కాంట్రాక్టులు, కమీషన్లు, భూ దందాల మీద ఉన్న దృష్టి రైతుల మీద లేదని విమర్శించారు. ఆ మంత్రి ఎంత ఈ మంత్రి ఎంత కమీషన్ తీసుకున్నారు.. నేనెంత తీసుకోవాలని చర్చిస్తున్నారని తీవ్ర ఆరోపణలు చేశారు. దేశ వ్యాప్తంగా విపరీతంగా ధాన్యం ఉత్పత్తి జరిగిందని.. ఎక్కడ గోదాంలు ఖాళీగా లేవని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి తెలిపారు. 'విదేశాలకు సపె ల చేయాలి అంటే ఫెస్టిసైడ్ వాడ కూడదు. క్షేత్ర స్థాయిలో ఆర్గానిక్ ఫార్మింగ్‌పై అవగాహన కల్పిస్తుందా? రైతుల ఉసురు తీసుకుంటుంది ఈ ప్రభుత్వం. ఆంధ్ర ప్రదేశ్‌లో ఈ సమస్య ఎందుకు లేదు. 6 నెలల ముందు గన్ని బస్తాలు తెచ్చుకుంటే ఏమయ్యింది. ఇక్కడ పండే సన్న బియ్యాన్ని ఇతర రాష్టా్రలకు సపెల చేస్తున్నారు. ఎక్కువ ధరకు అమ్ముతున్నారు. తక్కువ ధరకు ఇతర రాష్టా్రల నుంచి తెచ్చి ఇక్కడ నాశి రకం సన్న బియ్యాన్ని పేద ప్రజలకి అందిస్తున్నారు. పేదలను, రైతులను మోసం చేస్తున్నారు. అందరికీ కేంద్రాన్ని విమర్శించడం అలవాటు అయింది. ఇతర రాష్టా్రల కన్నా ఎక్కువ ధాన్యాన్ని తెలంగాణ నుంచి కేంద్రం తీసుకుంది. ఈ ప్రభుత్వం రైతులను రెచ్చగొట్టి పబ్బం గడుపుకోవాలని అనుకుంటుంది. ఆర్గానిక్ వ్యవసాయాన్ని ప్రోత్సహించాలని ప్రధాని పదేపదే చెపుతున్నారు. ధాన్యం సేకరణపై కేంద్రం గతంలో 9 సార్లు పొడిగింపు ఇచ్చింది. ఎప్పుడూ ఇచ్చిన టార్గెట్ పూర్తి చేయలేదు. రైస్ మిల్లర్లతో కుమ్మక్కు అయ్యారు. గతంలో బీఆరఎస్ అదే పని చేసింది. కేంద్రం ఇప్పటి వరకు ఇచ్చిన కోటను పూర్తి చేయలేదు. 52.24 లక్షల మెట్రిక్ టన్నులు కేంద్రంతో ఒప్పందం జరిగింది. ఇప్పటి వరకు 51 లక్షల మెట్రిక్ టన్నులు మాత్రమే రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిందని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి వివరించారు.

## ఆంధ్రప్రదేశ్ రాష్టానికి అరుదైన ఘనత

విశాఖపట్నం ఐటీఐ క్లస్టర్‌కు సంబంధించిన 'స్టాటజిక్ ఇన్వెస్ట్‌మెంట్ ప్లాన'కు కేంద్రం ఆమోదం తెలిపింది. దీంతో విశాఖ ఐటీఐల రూపురేఖలు పూర్తిగా మారనున్నాయి. ప్రముఖ ఉక్కు దిగ్గజం ఆర్సెలార్ మిట్టల్ భాగస్వామ్యంతో ఆధునీకరణ పనులు చేపట్టనున్నారు. జాతీయ స్థాయిలో రూ.60,000 కోట్ల బ్జడెట్‌తో చేపడుతున్న ఈ కార్యక్రమంలో మొదటి దశలోనే ఆంధ్రప్రదేశ్ ముందంజ వేసింది. విశాఖ ఐటీఐల అభివృద్ధికి అకడమిక్ భాగస్వామిగా సంస్థ కూడా రంగంలోకి దిగింది. ఈ ప్రాజెక్టులో 'హబ్ అండ్ స్పోక' మోడల్‌ను అమలు చేయనున్నారు. అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా ఐటీఐ విద్యార్థులకు ఆధునిక సాంకేతిక శిక్షణ అందించడం ఈ పథకం ప్రధాన లక్ష్యం. కోర్సు పూర్తి చేసిన వెంటనే విద్యార్థులకు నేరుగా పరిశ్రమల్లో ఉద్యోగ అవకాశాలు కల్పించడమే పిఎం సేతు లక్ష్యంగా కేంద్రం పేర్కొంది. 'వికసిత్ భారత్ 2047' లక్ష్య సాధనలో భాగంగా ప్రభుత్వ ఐటీఐలను బలోపేతం చేస్తున్నట్లు అధికారులు తెలిపారు. ఏపీ బాటలోనే నడవడానికి మరో 12 రాష్టా్రలు సిద్ధమవుతున్నట్లు సమాచారం. పరిశ్రమల భాగస్వామ్యానికి వేగంగా టెండర్ ప్రక్రియ కొనసాగుతోందని కేంద్ర వర్గాలు వెల్లడించాయి.

## ఎంపి అభిషేక్ బెనర్జీపై దాడి

కొందరు ఆయనపై చేయి చేసుకున్నారు. అభిషేక్‌కు వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ గో బ్యాక్ అంటూ దాడికి పాల్పడ్డారు. ఈ క్రమంలో అక్కడ ఉద్రిక్త వాతావరణం చోటుచేసుకుంది. దాడి జరుగుతున్న సమయంలో అభిషేక్ బెనర్జీ హెల్మెట్ ధరించగా.. భద్రతా సిబ్బంది ఆయనకు రక్షణగా నిలిచారు. అనంతరం చిరిగిన చొక్కాతో ఆ ప్రాంతం నుంచి వెళ్లిపోయారు. ఈ క్రమంలో మీడియాతో మాట్లాడుతూ.. ఈ ఘటనకు భాజపానే కారణమని ఆరోపించారు.

# మోటర్లకు మీటర్లు పెడితే ఎన్నికల్లో పోటీచేయను

రైతుల ముసుగులో కేసీఆర్ రాజకీయ లబ్ధికి యత్నిస్తున్నారని ఆరోపించారు. అన్నదాతలకు 24 గంటల ఉచిత విద్యుత్ అందించేందుకే రైతు డిస్కం ఏర్పాటు చేస్తున్నాం. ఉచితంగా అందిస్తున్న విద్యుత్ వినియోగాన్ని దీనికి కనెక్ట్ చేస్తున్నాం. రైతు డిస్కంతో జవాబుదారీతనం పెరుగుతుందన్నారు. వ్యవసాయ మోటర్లకు మీటర్లు పెట్టాలని ప్రధాని మోడీ ఎప్పుడూ చెప్పలేదన్నారు. ఇది చెప్పకున్నా బిఆరఎస్ తన రాజకీయ లబ్ధి కోసం పదేపదే దీనిని వాడుకుందని ఆరోపించారు. ఏపిలో కూడా జగన్ స్మార్ట్ మీటర్లు పెడతానని ఎప్పుడూ చెప్పలేదన్నారు. ఇకపోతే మేం ఏడాదికి రూ.70 వేల కోట్లు అప్పు చేస్తే.. రూ.95 వేల కోట్ల అప్పు తీరుస్తున్నాం. మేం తీరుస్తున్న అప్పుల గురించి హరీశ్‌రావు చెప్పడం లేదు. రూ.54 వేల కోట్లు అప్పులు తీసుకుంటామని ముందే చెప్పాం. ఎఫఆర్‌బీఎం పరిధి దాటి అప్పులు చేయడానికి అనుమతి లేదన్నారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం మద్దతు ధర ప్రకటించి వదిలేసిందే తప్ప ఒక్క గింజ కూడా కొనడం లేదని మండిపడ్డారు. రాష్ట్రంలో వరి, జొన్న, మొక్కజొన్న పంటలను తమ ప్రభుత్వమే పూర్తిస్థాయిలో కొనుగోలు చేస్తోందని, ఇప్పటివరకు 62 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని సేకరించామని సీఎం రేవంత్ రెడ్డి వెల్లడించారు. తడిచిన ధాన్యానికి సైతం మద్దతు ధర కల్పిస్తున్నామని, సన్న వడ్లకు బోనస్ ఇస్తామని భరోసా ఇచ్చారు. బీజేపీ నేతలు ఢిల్లీకి బస్సులు వేసుకుని వెళ్లి ధాన్యం కొనుగోలుకు ఒత్తిడి తేవలన్నారు. లేకుంటే తాము వారి ఇళ్ల ముందుకే ట్రాక్టర్లతో వడ్లు తెచ్చి పోస్తామని ఆయన హెచ్చరించారు. అంతర్రాష్ట్ర జల వివాదాలపై ప్రధాని మోదీ మాటలు చెబుతున్నా, తుమ్మిడి హట్టి కోసం మహారాష్ట్ర సీఎం అపాయింట్‌మెంట్ ఇవ్వడం లేదని ఆక్షేపించారు. కేంద్రంలోని భాజపా సర్కారు వడ్లు సరిగ్గా కొనుగోలు చేయడం లేదు. రాష్ట్రంలో 32 శాతం ధాన్యం మాత్రమే కొంటోంది. ధ్యాన్యం కొనకపోతే భాజపా నేతల ఇళ్ల ముందు ధాన్యం పోస్తాం. అంతర్రాష్ట్ర జలవివాదాలను సహకార ధోరణితో పరిష్కరించుకోవాలని ప్రధాని మోదీ చెబుతున్నారు. ప్రాణహిత ప్రాజెక్టుపై మహారాష్ట్ర సీఎంతో చర్చలకు ప్రయత్నిస్తున్నాం. ఆయన ఎందుకు అపాయింట్‌మెంట్ ఇవ్వడం లేదన్నారు. హరీష్ రావు ఇదులకుంట చెరువు అక్రమాలపై ఎందుకు మాట్లాడటం లేదని ప్రశ్నించారు. ఎన్టీఆర్ విగ్రహం చుట్టూ ప్రాంతీయ, కుల వివాదాలు చేయడం బుద్ధిలేనితనమని, తన దృష్టి అంతా అభివృద్ధి పైనే ఉందని రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. కేసీఆర్ మీద ఒట్టేసి.. బీఆరఎస్‌లోనే ఉంటానని హరీశ్‌రావు చెప్పాలన్నారు. గతంలోనూ హరీశ్‌రావు.. వైఎస్సార్ దగ్గరికి వెళ్లారు. ఆయన ఎవరెవరితో మాట్లాడుతున్నారో నాకు తెలుసు.. కానీ చెప్పను. ఇటీవల పార్టీ మీటింగ్ వదిలేసి ఆయన దిల్లీకి ఎందుకు వెళ్లారు? భాజపా, బీఆరఎస్‌లు కలిసి పోటీ చేస్తాయనడంలో అనుమానమే లేదు. సీబీఎసఈలో జవాబపత్రాలు తారుమారు చేసిన గ్లోబరీనా.. కేటీఆర్ బినామీ సంస్థ. గ్లోబరీనా సంస్థ కేటీఆర్ బినామీదేనని ఆరోపించిన సీఎం అదే ఇప్పుడు పేరు మార్చుకుందన్నారు. 2034 వరకు రాష్ట్ర రాజకీయాల్లోనే ఉంటాను. పీసీసీ చీఫ్ మహేశ్‌కుమార్ గౌడ్, నాది విజయవంతమైన కాంబినేషన్. మేం అన్ని ఎన్నికలు గెలిచాం. భవిష్యత్తులోనూ విజయం సాధిస్తాం. కేంద్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వస్తే ఆయనకు మంచి పదవి రావొచ్చు. జీహెచ్ఎంసీ ఎన్నికలకు ఇప్పుడే తొందర లేదు. ఎన్టీఆర్‌ను కులం, ప్రాంతంతో పోల్చడం బుద్ధిలేనితనం. పొట్టి శ్రీరాములు వర్సిటీకి సురవరం పేరు పెట్టిందే నేను. వివాదాలు, సెంటిమెంట్‌తో రాజకీయాలు చేయాలని అనుకోవడం లేదని సీఎం రేవంత్ వ్యాఖ్యానించారు.

## సింగూర్ ఎఫ్‌టీఎల్‌లో భూకబ్జాల కలకలం

విద్యుత్ లైన్లు ఏర్పాటు చేస్తున్నారని ఆయన పేర్కొన్నారు. ఈ మేరకు జిల్లా కలెక్టర్‌కు విడుదల చేసిన ప్రెస్‌నోట్‌లో ఆయన పలు కీలక ఆరోపణలు చేశారు. కాదిరాబాద్, సాయిపేట్ శివారుల్లో ఇప్పటికే సుమారు 70 ఎకరాల భూమిని "పొలం" పేరుతో వినియోగిస్తున్న అనిల్ రెడ్డి, ఇప్పుడు టూరిజం రిసార్ట్, బోటింగ్ వ్యాపారం పేరిట సింగూర్ ముంపు ప్రాంతంలోని వందల ఎకరాల ప్రభుత్వ భూమిని కబ్జా చేసేందుకు ప్రణాళికాబద్ధంగా ముందుకు సాగుతున్నారని ఆరోపించారు. ప్రాజెక్టు ఎఫ్‌టీఎల్ పరిధిలో భారీ యంత్రాలతో భూమిని చదును చేయడం, సహజసిద్ధమైన భూస్వరూపాన్ని మార్చడం పర్యావరణ పరిరక్షణ చట్టాలకు విరుద్ధమని క్రాంతి కిరణ్ పేర్కొన్నారు. సుప్రీంకోర్టు, హైకోర్టుల మార్గదర్శకాల ప్రకారం నీటి వనరుల పరిధిలో ఎలాంటి నిర్మాణాలు, ఆక్రమణలు నిషేధమని గుర్తు చేశారు. అలాగే ఫార్మ్‌హౌస్ నుంచి లోపలికి సుమారు కిలోమీటరు దూరం వరకు బండరాళ్లు, మట్టితో అక్రమ రహదారి నిర్మిస్తున్నారని, ఈ క్రమంలో కోరివికుంట, నల్లకుంట చెరువుల కట్టలను పూర్తిగా ధ్వంసం చేశారని ఆరోపించారు. ఇది వాల్టా చట్టం-2002కు వ్యతిరేకమని పేర్కొన్నారు. ఇదే సమయంలో విద్యుత్ శాఖ అనుమతి లేకుండా ముంపు ప్రాంతంలో అక్రమంగా కరెంట్ లైన్లు లాగారని, స్థానిక పేద రైతులు జీవనోపాధి కోసం మట్టి తీసుకెళ్లకుండా మంత్రి అనుచరులు అడ్డుకుంటున్నారని ఆరోపించారు. అయితే తమ అక్రమ తవ్వకాలను మాత్రం నిరభ్యంతరంగా కొనసాగిస్తున్నారని విమర్శించారు. "ప్రాజెక్టులో గుడి నిర్మిస్తామనే నెపంతో జెండాలు పాతి, భవిష్యత్తులో ఈ భూములను క్రమబద్ధీకరించుకునే కుట్ర జరుగుతోంది. ప్రజా వనరులను అధికార బలంతో వ్యక్తిగత వ్యాపార ప్రయోజనాలకు వినియోగించడం దారుణం" అని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. కలెక్టర్ వెంటనే జోక్యం చేసుకుని రెవెన్యూ, ఇరిగేషన్, విద్యుత్ శాఖల అధికారులతో కలిసి ఉమ్మడి విచారణ నిర్వహించాలని, అక్రమ నిర్మాణాలను తొలగించి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని మాజీ ఎమ్మెల్యే క్రాంతి కిరణ్ డిమాండ్ చేశారు.

## ఎసిబికి చిక్కిన సైబర్ సెక్యూరిటి ఇన్‌స్పెక్టర్

ఇందులో భాగంగా బాధితుడి నుంచి ఇప్పటికే ఐదు లక్షల రూపాయల నగదును గుట్టుచప్పుడు కాకుండా వసూలు చేశాడు. మిగిలిన 4 లక్షల రూపాయల కోసం బాధితుడిని మరోసారి బెదిరింపులకు గురిచేశాడు. దీనితో విసిగిపోయిన బాధితుడు ఏసీబీ అధికారులను ఆశ్రయించాడు. పక్కా ప్లాన్ ప్రకారం...శనివారం ఇన్‌స్పెక్టర్ మహేందర్ మిగిలిన 4 లక్షల రూపాయల లంచం డబ్బును తీసుకుంటుండగా, ఏసీబీ అధికారులు మెరుపు దాడి చేసి అతడిని రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. ఇన్‌స్పెక్టర్ అరెస్ట్ అనంతరం అతడి అధికారిక నివాసంలో ఏసీబీ అధికారులు విస్తృతంగా సోదాలు నిర్వహించారు. ఈ తనిఖీల్లో లెక్కల్లో చూపని 13 లక్షల రూపాయల భారీ నగదుతో పాటు, పెద్ద ఎత్తున బంగారు ఆభరణాలు, కీలకమైన ఆస్తి పత్రాలను అధికారులు స్వాధీనం చేసుకున్నారు. ఇన్‌స్పెక్టర్ మహేందర్ వెనకాల ఉన్న అక్రమ ఆస్తులపై ఏసీబీ అధికారులు మరింత లోతైన విచారణను కొనసాగిస్తున్నారు. లంచం కేసులో అరెస్టయిన నిందితుడిని అధికారులు నాంపల్లిలోని ఏసీబీ ప్రత్యేక కోర్టులో హాజరుపరిచారు.

## తెలంగాణ ఉద్యమకారులకు తగిన గుర్తింపు

ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు కమిటీ సచివాలయంలో మొదటి సారి నేడు సమావేశమైంది. కమిటీ సభ్యులు రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, ప్రభుత్వ విప్ అద్దంకి దయాకర్, ఎమ్మెల్సీ ప్రొఫెసర్ ఎం. కోదండరామ్, మాజీ ఎమ్మెల్సీ ఎస్. రాములు నాయక్, మోతె శోభన్ రెడ్డి లు సంబంధిత ఉన్నతాధికారులతో జరిపిన ఈ సమావేశంలో విధి విధానాలు, ఉద్యమకారుల సమాచార సేకరణ తదితర అంశాలపై చర్చించారు. జూన్ 4వ తేదీన అన్ని పార్టీల ప్రతినిధులతో అఖిలపక్ష సమావేశం నిర్వహించి తగు సూచనలు, సలహాలు స్వీకరించాలని కమిటీ నిర్ణయించింది. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం అనాడు ఉద్యమంలో ప్రత్యక్షంగా, పరోక్షంగా పాల్గొన్న వారందరిని గుర్తించి ప్రభుత్వం సముచితంగా గౌరవించాలని ప్రభుత్వ లక్ష్యమని కమిటీ చైర్మన్ డా. కె. కేశవరావు తెలిపారు. అమరవీరుల కుటుంబాలు, తెలంగాణ ఉద్యమం తొలి, మలి దశ లలో క్షేత్ర స్థాయిలో ఉద్యమంలో పాల్గొన్న వారి వివరాలు సేకరించి పారదర్శకంగా అర్హుల జాబితా తయారీకి తగు కార్యాచరణ రూపొందించాలని అధికారులను కమిటీ ఆదేశించింది. ఉద్యమకారుల గుర్తింపు ప్రమాణాలు, జైలు శిక్షలు అనుభవించిన వారు, పలు పోలీస్ కేసుల నమోదు, ఉద్యమంలో పాల్గొన్న మేధావులు, కళాకారులు, రచయితలు, ఉద్యోగులు, జర్నలిస్టులు, అడ్వకేట్ లు, విద్యార్థులు, ఆర్.టి.సి కార్మికులు, సింగరేణి కార్మికులు, వారందరిని గుర్తించి, సముచితంగా గౌరవించాలన్నది ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి తెలంగాణ ఉద్యమకారులను గుర్తించడం, అలాగే వారి సేవలు, త్యాగాలకు తగిన గౌరవం కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఈ కమిటీని ఏర్పాటు చేసిందని ఆయన తెలిపారు. తెలంగాణ రాష్ట్ర సాధనలో విశేష కృషి చేసిన ఉద్యమకారులకు ప్రభుత్వం తరపున తగిన గౌరవం, గుర్తింపు అందేలా సిఫార్సులు చేయాలని కమిటీ నిర్ణయించింది. తెలంగాణ ప్రజల ఆకాంక్షల మేరకు ప్రజా ప్రభుత్వం పనిచేస్తున్నదని, సమాచార సేకరణలో ఎటువంటి విమర్శలకు తావు లేకుండా ఉద్యమంలో పాల్గొన్న వారందరిని గుర్తించి సముచితంగా గౌరవించాలని ప్రభుత్వ లక్ష్యమని మంత్రి తెలిపారు. ఈ సమావేశంలో రెవెన్యూ శాఖ కార్యదర్శి లోకేష్ కుమార్, ఆర్థిక శాఖ ప్రత్యేక కార్యదర్శి సిక్తా పట్నాయక్, హోం శాఖ ముఖ్యకార్యదర్శి శిఖా గోయల్, జి.ఎ.డి కార్యదర్శి రఘునందన్ రావు, జి.ఎ.డి ప్రోటోకాల్ డైరెక్టర్ హరీష్, సాంస్కృతిక శాఖ డైరెక్టర్ నర్సింహా రెడ్డి, న్యాయ శాఖ కార్యదర్శి పాపి రెడ్డి, తదితర అధికారులు పాల్గొన్నారు.

## కర్నాటక సిఎల్‌పి నేతగా డికె ఏకగ్రీవ ఎన్నిక

**బెంగళూరు,మే30(నినాదం):**

కర్ణాటక కాంగ్రెస్ లెజిస్లేటివ్ పార్టీ నేతగా ఎన్నికైన డీకే శివకుమార్ జూన్ 3న ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేయనున్నారు. ఈ మేరకు ఆయన ప్రమాణ తేదీ అధికారికంగా ఖరారైంది. జూన్ 3న కర్ణాటక సీఎంగా డీకే శివకుమార్ ప్రమాణస్వీకారం చేస్తారని కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్ శనివారం సాయంత్రం ప్రకటించారు. సీఎల్పీ నేతగా డీకే శివకుమార్ ఎన్నికైన అనంతరం మీడియాతో ఆ వివరాలను కేసీ వేణుగోపాల్ పంచుకున్నారు. సీఎల్పీ నేతగా డీకే ఏకగ్రీవంగా ఎన్నికైనట్టు చెప్పారు. డీకే పేరును కాంగ్రెస్ అధిష్టానం సూచించగా, తొలుత సిద్దరామయ్య, ఆ తర్వాత పరమేశ్వర ఆయన పేరును సీఎల్పీ సమావేశంలో ప్రతిపాదించారని, ఏకగ్రీవంగా దీనికి ఎమ్మెల్యేలు ఆమోదం తెలిపారని వివరించారు. ముఖ్యమంత్రి మార్పు కాంగ్రెస్ పార్టీకి సమస్య అవుతుందని అంతా భావించారనీ, అయితే తమదంతా ఒక కుటుంబమని, అంతా ఏకగ్రీవంగా ఈ ఎన్నికను ఆమోదించడం పార్టీకి గర్వకారణమని అన్నారు. 2028లోనూ నాయకులందరికీ సపోర్ట్‌తో కర్ణాటకలో కాంగ్రెస్ తిరిగి అధికారంలోకి వస్తుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. కాంగ్రెస్ అధిష్ఠానం ఆదేశాలతో సిద్ధరామయ్య ఈనెల 28న ముఖ్యమంత్రి పదవికి రాజీనామా చేసి డీకే శివకుమార్ సీఎం పగ్గాలు చేపట్టేందుకు మార్గం సుగమం చేశారు. ప్రత్యామ్నాయ ఏర్పాట్లు జరిగేంతవరకూ ఆపద్ధర్మ ముఖ్యమంత్రిగా కొనసాగాలని సిద్ధరామయ్యకు గవర్నర్ తావర్‌చంద్ గెహ్లాట్ సూచించారు. కర్ణాటకలో కాంగ్రెస్ ప్రభుత్వం మూడేళ్ల పాలన పూర్తి చేసుకుంది. ఇదిలావుంటే అంతకుముందు కర్ణాటకలో నాయకత్వ మార్పు ప్రక్రియలో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఆ పార్టీ శాసనసభా పక్ష నేతగా డీకే శివకుమార్ ఎన్నికయ్యారు. శనివారం సాయంత్రం విధాన సౌధలో జరిగిన సీఎల్పీ సమావేశంలో ఆ పార్టీ ఎమ్మెల్యేలు డీకేను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ఆ పార్టీ వర్గాలు వెల్లడించాయి. శివకుమార్ పేరును మాజీ సీఎం సిద్ధరామయ్య ప్రతిపాదించగా సీనియర్ నేత పరమేశ్వర బలపరిచినట్లు తెలిసింది. మరోవైపు జూన్ 3న నూతన ముఖ్యమంత్రిగా డీకే శివకుమార్ ప్రమాణస్వీకారం చేయనున్నట్లు కర్ణాటక కాంగ్రెస్ ఇప్పటికే ప్రకటించింది. ఇందుకోసం బెంగళూరులోని లోక్‌భవన్ గ్లాస్ హౌస్‌లో ఏర్పాట్లు కూడా చేస్తున్నట్లు తెలిపింది. తాజాగా సీఎల్పీ నేతగా ఎన్నికైన డీకేఎస్.. గవర్నర్‌ను కలిసి ప్రభుత్వం ఏర్పాటుకు తనను ఆహ్వానించాలని కోరనున్నారు. పరిశీలకులుగా కెసి వేణుగోపాల్,జైరాం రమేశ్ హాజరయ్యారు.

## మంత్రాలయం వద్ద విషాద ఘటన

**తుంగభద్రలో మునిగి ఐదుగురు గల్లంతు**

కర్నూలు,మే30(ఆరఎనఎ): మంత్రాలయం వద్ద విషాదం చోటుచేసుకుంది. తుంగభద్ర నదిలో ఈతకు వెళ్లిన ఐదుగురు గల్లంతయ్యారు. హైదరాబాద్‌కు చెందిన యువన్ చంద్ర (5), సతీష్ (35), మంత్రాలయంకు చెందిన రాఘవేంద్ర (25), ధను (23), ఉరవకొండకు చెందిన సంధ్య (22) నదిలో గల్లంతైన వారిలో ఉన్నట్లు తెలుస్తోంది. మంత్రాలయంలోని ఓ ఇంట్లో జరిగిన సత్యనారాయణ స్వామి పూజకు హాజరైన బంధువులు, పూజ అనంతరం సవి□పంలోని తుంగభద్ర నదికి వెళ్లి ఈతకు దిగినట్లు సమాచారం. నీటి లోతు అంచనా వేయక పోవడంతో ఈ ప్రమాదం చోటుచేసుకుందని తెలుస్తోంది. ఘటనలో ఆదోనికి చెందిన అపర్ణ సురక్షితంగా బయటపడినట్లు అధికారులు తెలిపారు. గల్లంతైన వారిని గుర్తించేందుకు పోలీసులు, మత్స్యకారులు గాలింపు చర్యలు చేపట్టారు. ఇప్పటివరకు ఒక మృతదేహం లభ్యమైనట్లు సమాచారం.

# కర్నాటక సిఎల్‌పి నేతగా డికె ఏకగ్రీవ


**బెంగళూరు,మే30(నినాదం):**

కర్ణాటక కాంగ్రెస్ లెజిస్లేటివ్ పార్టీ నేతగా ఎన్నికైన డీకే శివకుమార్ జూన్ 3న ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేయనున్నారు. ఈ మేరకు ఆయన ప్రమాణ తేదీ అధికారికంగా ఖరారైంది. జూన్ 3న కర్ణాటక సీఎంగా డీకే శివకుమార్ ప్రమాణ స్వీకారం చేస్తారని కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్ శనివారం సాయంత్రం ప్రకటించారు. సీఎల్పీ నేతగా డీకే శివకుమార్ ఎన్నికైన అనంతరం మీడియాతో ఆ వివరాలను కేసీ వేణుగోపాల్ పంచుకున్నారు. సీఎల్పీ నేతగా డీకే ఏకగ్రీవంగా ఎన్నికైనట్టు చెప్పారు. డీకే పేరును కాంగ్రెస్ అధిష్టానం సూచించగా, తొలుత సిద్దరామయ్య, ఆ తర్వాత పరమేశ్వర ఆయన పేరును సీఎల్పీ సమావేశంలో ప్రతిపాదించారని, ఏకగ్రీవంగా దీనికి ఎమ్మెల్యేలు ఆమోదం తెలిపారని వివరించారు. ముఖ్యమంత్రి మార్పు కాంగ్రెస్ పార్టీకి సమస్య అవుతుందని అంతా భావించారనీ, అయితే తమదంతా ఒక కుటుంబమని, అంతా ఏకగ్రీవంగా ఈ ఎన్నికను ఆమోదించడం పార్టీకి గర్వకారణమని అన్నారు. 2028లోనూ నాయకులందరికీ సపోర్ట్‌తో కర్ణాటకలో కాంగ్రెస్ తిరిగి అధికారంలోకి వస్తుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. కాంగ్రెస్ అధిష్ఠానం ఆదేశాలతో సిద్ధరామయ్య ఈనెల 28న ముఖ్యమంత్రి పదవికి రాజీనామా చేసి డీకే శివకుమార్ సీఎం పగ్గాలు చేపట్టేందుకు మార్గం సుగమం చేశారు. ప్రత్యామ్నాయ ఏర్పాట్లు జరిగేంతవరకూ ఆపద్ధర్మ ముఖ్యమంత్రిగా కొనసాగాలని సిద్ధరామయ్యకు గవర్నర్ తావర్‌చంద్ గెహ్లాట్ సూచించారు. కర్ణాటకలో కాంగ్రెస్ ప్రభుత్వం మూడేళ్ల పాలన పూర్తి చేసుకుంది. ఇదిలావుంటే అంతకుముందు కర్ణాటకలో నాయకత్వ మార్పు ప్రక్రియలో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఆ పార్టీ శాసనసభా పక్ష నేతగా డీకే శివకుమార్ ఎన్నికయ్యారు. శనివారం సాయంత్రం విధాన సౌధలో జరిగిన సీఎల్పీ సమావేశంలో ఆ పార్టీ ఎమ్మెల్యేలు డీకేను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ఆ పార్టీ వర్గాలు వెల్లడించాయి. శివకుమార్ పేరును మాజీ సీఎం సిద్ధరామయ్య ప్రతిపాదించగా సీనియర్ నేత పరమేశ్వర బలపరిచినట్లు తెలిసింది. మరోవైపు జూన్ 3న నూతన ముఖ్యమంత్రిగా డీకే శివకుమార్ ప్రమాణస్వీకారం చేయనున్నట్లు కర్ణాటక కాంగ్రెస్ ఇప్పటికే ప్రకటించింది. ఇందుకోసం బెంగళూరులోని లోక్‌భవన్ గ్లాస్ హౌస్‌లో ఏర్పాట్లు కూడా చేస్తున్నట్లు తెలిపింది. తాజాగా సీఎల్పీ నేతగా ఎన్నికైన డీకేఎస్.. గవర్నర్‌ను కలిసి ప్రభుత్వం ఏర్పాటుకు తనను ఆహ్వానించాలని కోరనున్నారు. పరిశీలకులుగా కెసి వేణుగోపాల్,జైరాం రమేశ్ హాజరయ్యారు.






# నార్సింగిలో 'హైడ్రా' దూకుడు

## ముష్కి చెరువు కబ్జాలపై ఉక్కుపాదం

### భారీ పోలీస్ బందోబస్తు మధ్య కూల్చివేతలు, కంచె ఏర్పాటు!

**రాజేంద్రనగర్, మే 30 (నినాదం):**

హైదరాబాద్ పరిధిలోని చెరువుల సంరక్షణే ధ్యేయంగా ఏర్పడిన హైడ్రా అధికారులు శనివారం ఉదయాన్నే నార్సింగిలో మరో భారీ ఆపరేషన్ చేపట్టారు. ఇరిగేషన్ శాఖ అధికారులతో కలిసి రంగంలోకి దిగిన హైడ్రా బృందాలు.. నార్సింగిలోని ప్రముఖ ముష్కి చెరువు పరిరక్షణ చర్యలను వేగవంతం చేశాయి.

**10 ఎకరాలు కబ్జా.. రియల్ వ్యాపారుల చేతుల్లో చెరువు స్థలం!**

మొత్తం 60 ఎకరాల విస్తీర్ణంలో ఉన్న ముష్కి చెరువులో, సుమారు 10 ఎకరాల మేర చెరువు స్థలం కబ్జాకు గురైనట్లు హైడ్రా అధికారులు ప్రాథమికంగా గుర్తించారు. రియల్ ఎస్టేట్ వ్యాపారులు, పలువురు బిల్డర్లు చెరువు పరివాహక ప్రాంతాన్ని ఆక్రమించి పెద్ద ఎత్తున నిర్మాణాలకు పాల్పడినట్లు తేలింది.రంగంలోకి జెసిబిలు.. 'స్కైలా' అపార్ట్మెంట్ కాంపౌండ్ వాల్ కూల్చివేత!
చెరువు ఎఫ్టీఎల్, బఫర్ జోన్ పరిధిలో అక్రమంగా నిర్మించిన కట్టడాలకు అధికారులు ఇప్పటికే నోటీసులు జారీ చేశారు. ఇందులో భాగంగానే, నిబంధనలకు విరుద్ధంగా నిర్మించిన ప్రసిద్ధ 'స్కైలా' ( అపార్ట్మెంట్కు చెందిన కాంపౌండ్ వాల్ ను అధికారులు ఈరోజు ఉదయం జెసిబిల సహాయంతో నేలమట్టం చేశారు.



50 ఎకరాలకు కంచె.. భారీ పోలీస్ బందోబస్తు

ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా మరియు స్థానికులు, బిల్డర్ల నుంచి ప్రతిఘటన ఎదురుకాకుండా ఉండేందుకు పటిష్టమైన ముందస్తు జాగ్రత్తలు తీసుకున్నారు. భారీగా పోలీస్ బలగాలను మోహరించి, వారి బందోబస్తు మధ్య ప్రస్తుతం ఆక్రమణల తొలగింపు ప్రక్రియను కొనసాగిస్తున్నారు. కబ్జాల బారిన పడకుండా మిగిలిన సుమారు 50 ఎకరాల చెరువు స్థలానికి చుట్టూ ఇరిగేషన్, హైడ్రా అధికారులు సంయుక్తంగా శాశ్వత కంచె ఏర్పాటు చేసే పనులను యుద్ధప్రాతిపదికన నిర్వహిస్తున్నారు.
అధికారుల హెచ్చరిక: చెరువుల పరిరక్షణలో వెనకడుగు వేసే ప్రసక్తే లేదని, ఎంతటి వారైనా సరే ఎఫ్టీఎల్, బఫర్ జోన్ పరిధిలోని అక్రమ నిర్మాణాలను వదిలిపెట్టేది లేదని అధికారులు స్పష్టం చేశారు. చెరువు కానుకొని ఉన్న విల్లాలు, పెద్ద భవనాల్లోని తాత్కాలిక గుడిసెలను తక్షణమే ఖాళీ చేయాలని హెచ్చరించారు.

# సరస్వతి మాతా.. నమో నమః

## పదో రోజుకు చేరిన అంత్య పుష్కరాలు



**ముగింపుకు మరో రెండు రోజులే**

**పుష్కర స్నానాలకు తరలివస్తున్న భక్తజనం**

**ఆదివారం మరింత పెరిగే అవకాశం**

**భక్తుల సౌకర్యాలు, ఏర్పాట్లపై కలెక్టర్ నిత్య పర్యవేక్షణ**



**భూపాలపల్లి ప్రతినిధి, మే 30 (నినాదం):**

సరస్వతీనది అంత్య పుష్కరాలు మరో రెండు రోజుల్లో ముగియనుండటంతో భక్తుల తాకిడి క్రమంగా పెరుగుతుంది. శనివారం తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్ర, ఛత్తీస్గఢ్ రాష్ట్రాల నుంచి భక్తులు కాళేశ్వరానికి తరలివచ్చారు. గోదావరి, ప్రాణహిత, అంతర్వాహిని సరస్వతీ నదిలో పుణ్య స్నానాలు ఆచరించి, నదీమాతకు పూజలు చేశారు. పిండ ప్రధాన పూజలు చేసి పితృదేవతలకు తర్పనాలు నిర్వహించారు. నదీమాతకు చీరె,





సారెను సమర్పించారు. ముత్తయిదువ మహిళలు వాయినాలు ఇచ్చిపుచ్చుకున్నారు. భక్తులతో పుష్కరిని నిండుగా దర్శనమిచ్చింది. దీపాలు వదిలి మొక్కులు చెల్లించారు. ఇసుకలో సైకత లింగాలు చేసి పూజించారు. శనివారం కర్ణాటక భీమనకట్టే మఠం శ్రీ శ్రీ రఘువరేంద్ర తీర్థ స్వామీజీ పుష్కర స్నానం ఆచరించి కాళేశ్వర ముక్తీశ్వర స్వామిని దర్శించుకున్నారు.

**క్రమంగా పెరుగుతున్న రద్దీ...**

సరస్వతి నది అంత్య పుష్కరాలకు భక్తుల సంఖ్య క్రమంగా పెరుగుతుంది. పుష్కరాల ముగింపు సమీపిస్తుండటంతో కాళేశ్వరంలో భక్తుల సందడి నెలకొంది. ఆదివారం సెలవు రోజు కావడంతో శనివారం భక్తులు అధిక సంఖ్యలో చేరుకున్నారు. ఆదివారం భక్తుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉంది.

**ప్రత్యేక ఆకర్షణగా నదీహారతి...**

సరస్వతి నది అంత్య పుష్కరాల్లో భాగంగా సరస్వతీ ఘాట్లో కాశీపండితు లచే ఏర్పాటు చేసిన నవరత్న మాలిక హారతి ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తుంది. నది హారతికి రోజు రోజుకి భక్తుల తాకిడి పెరుగుతుంది. ఏడు గద్దెలపై తొమ్మిది హారతులను ప్రత్యేకం గా ఏర్పాటు చేసిన విద్యుత్ వెలుగుల్లో హారతి ఇస్తున్నారు. రోజురోజుకు పరిసర ప్రాంతాల భక్తులు వీక్షించడానికి తరలి వస్తున్నారు. సరస్వతీ అమ్మవారి విగ్రహం వద్ద భక్తులు దర్శించు కున్నారు. జ్ఞానతీర్థం వద్ద ఫొటో లు, సెల్ఫీలు దిగారు. సాయం త్రం 8గంటల వరకు భక్తులు తాకిడి ఉంది.

**కలెక్టర్ నిత్య పర్యవేక్షణ...**

పుష్కరాల ఏర్పాట్లు, భక్తుల సౌకర్యాలు, రాకపోకలు, భద్రత తదితర అంశాల పై జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ నిత్య పర్యవేక్షణ కొనసాగిస్తున్నారు. అధికారులు, సిబ్బందిని సమన్వయ పరుస్తూ పుష్కరాల్లో ఎలాంటి ఇబ్బందులు, లోటుపాట్లు లేకుండా తగిన చర్యలు తీసుకుంటున్నారు. పారిశుద్ధం, త్రాగునీటి సరఫరా పై ప్రత్యేక దృష్టి సారించి సక్రమంగా సాగేలా కృషి చేస్తున్నారు. ఆదివారం భక్తులు అధిక సంఖ్యలో వచ్చే అవకాశం ఉందని అధికారులు, సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ ఆదేశించారు.



# పదవీ విరమణ పొందిన పోలీసు అధికారులు యువతకు ఆదర్శం

## జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్

**నల్లగొండ ప్రతినిధి, మే 30(నినాదం)**

విధి నిర్వహణలో క్రమశిక్షణ, అంకితభావంతో సేవలు అందించిన పదవీ విరమణ పొందిన పోలీసు అధికారులు యువ పోలీసు సిబ్బందికి ఆదర్శంగా నిలవాలని జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ ఐపీఎస్ అన్నారు. శనివారం నల్గొండ జిల్లా పోలీస్ కార్యాలయంలో నిర్వహించిన పదవీ విరమణ కార్యక్రమంలో ఎస్ఐ ఖలీలుద్దీన్ ఖాన్, ఏఎస్ఐలు మట్టయ్య, రమేష్, యాదగిరి, శేఖర్ రెడ్డిలను ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.
ఈ సందర్భంగా మాట్లాడుతూ, పోలీసు శాఖలో సుదీర్ఘకాలం పాటు ప్రజల భద్రత కోసం కుటుంబాలకు దూరంగా ఉంటూ పగలు-రాత్రి తేడా లేకుండా సేవలందించడం గొప్ప విషయమన్నారు. ఇలాంటి అధికారుల కృషి వల్లే




సమాజంలో శాంతి భద్రతలు పటిష్టంగా కొనసాగుతున్నాయని కొనియాడారు. పూర్తి ఆరోగ్యంతో పదవీ విరమణ పొందడం అభినందనీయమని పేర్కొన్నారు.
పోలీసు ఉద్యోగం కేవలం విధి మాత్రమే కాకుండా ప్రజల పట్ల బాధ్యతతో కూడిన సేవ అని అన్నారు. రిటైర్మెంట్ అనేది ఉద్యోగానికి మాత్రమేనని, పోలీసు కుటుంబంతో అనుబంధం ఎప్పటికీ కొనసాగుతుందని తెలిపారు. ఎలాంటి ఆపద వచ్చినా జిల్లా పోలీసు శాఖ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ రమేష్, ఏఓ శివ ప్రసాద్, ఎస్బీ సీఐ ఆది రెడ్డి, ఆర్ఐ సంతోష్, పోలీసు అధికారుల సంఘం అధ్యక్షుడు జయరాజు, పోలీసు సిబ్బంది, రిటైర్ అవుతున్న అధికారుల కుటుంబ సభ్యులు పాల్గొన్నారు

# వరి ధాన్యం కొనుగోళ్లు వేగవంతంగా పూర్తి చేయాలి

## రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలి

### వారం రోజుల్లో కొనుగోళ్ల ప్రక్రియ పూర్తి చేయాలి: మంత్రి దామోదర రాజనర్సింహ

**సంగారెడ్డి బ్యూరో, మే 30 ( నినాదం)**

జిల్లాలో వరి ధాన్యం కొనుగోళ్లను వేగవంతం చేసి, రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా కొనుగోలు ప్రక్రియను పూర్తి చేయాలని రాష్ట్ర మంత్రి దామోదర రాజనర్సింహ అధికారులను ఆదేశించారు. అధికారులందరూ సమన్వయంతో పనిచేసి వారం రోజుల్లో కొనుగోళ్ల ప్రక్రియను పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.శనివారం కలెక్టరేట్ మినీ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్తో కలిసి రెవెన్యూ డివిజనల్ అధికారులు, సివిల్ సప్లైస్ అధికారులతో మంత్రి ధాన్యం కొనుగోలు పురోగతి పై సమీక్షించారు.ఈ సందర్భంగా జిల్లాలో మొత్తం ఎంత మేర ధాన్యం కొనుగోలు కేంద్రాలకు వచ్చింది, ఇప్పటివరకు ఎంత ధాన్యం కొనుగోలు చేశారు, ఎంత మేర రైస్ మిల్లులకు తరలించారు, రైతుల ఖాతాల్లో కొనుగోలు చేసిన ధాన్యానికి సంబంధించిన



చెల్లింపులు సకాలంలో జమ అవుతున్నాయా అనే అంశాలపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. అలాగే ధాన్యం రవాణాకు అవసరమైన వాహనాల లభ్యత, రవాణా ప్రక్రియలో ఎదురవుతున్న సమస్యలపై ఆరా తీశారు.అకాల వర్షాల నేపథ్యంలో ధాన్యం తడవకుండా ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని, కొనుగోలు చేసిన ధాన్యాన్ని ఎప్పటికప్పుడు మిల్లులకు తరలించేలా చర్యలు చేపట్టాలని మంత్రి సూచించారు. రైతులు ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కోకుండా అధికారులు అన్ని విధాల సహకరించాలని తెలిపారు. ప్రభుత్వం రైతుల సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని, రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని చివరి ధాన్యం గింజ వరకు కొనుగోలు చేస్తామని మంత్రి పేర్కొన్నారు. సమావేశంలో అడిషనల్ కలెక్టర్లు సంగీత, పాండు, సబ్ కలెక్టర్ ఉమాహారతి, రెవెన్యూ డివిజనల్ అధికారులు, సివిల్ సప్లైస్ అధికారులు, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

### రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని

# ఘనంగా నిర్వహించాలి

## జిల్లా అదనపు కలెక్టర్ జె.శ్రీనివాస్

**నల్లగొండ ప్రతినిధి మే 30 నినాదం)**



జూన్ 2న నిర్వహించనున్న రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలకు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాలని రెవెన్యూ ఆదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్ అధికారులను ఆదేశించారు. శనివారం ఆయన రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలపై జిల్లా అధికారులతో టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించారు.ఈ సంవత్సరపు వేడుకలకు రాష్ట్ర రోడ్లు ,భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ముఖ్య అతిథిగా హాజరవుతారని తెలిపారు. ఉదయం 8 గంటలకు పోలీస్ పరేడ్ మైదానంలో గౌరవ మంత్రివర్యులచే జాతీయ పతాక ఆవిష్కరణ ఉంటుందని, ఇందుకుగాను పోలీస్ పరేడ్ గ్రౌండ్ ను సిద్ధం చేయాలని,అలాగే గ్రౌండ్ లో అవసరమైన ఏర్పాట్లు చేయాలన్నారు . రాష్ట్ర శాసనమండలి చైర్మన్, పార్లమెంట్ సభ్యులు శాసనమండలి సభ్యులు శాసనసభ్యులు మేయర్ ప్రజాప్రతినిధులు ముఖ్యులను రాష్ట్ర అవతరణ వేడుకలకు ఆహ్వానించాలని, అలాగే ప్రతి ఒక్కరికి ఆహ్వాన పత్రికలు వెళ్లేలా చూడాలని ఆర్డీఓను ఆదేశించారు. పోలీస్ పరేడ్ గ్రౌండ్ ను అవతరణ వేడుకలకు సిద్ధం చేయాల్సిందిగా పోలీస్ అధికారులతో కోరారు. అలాగే అవసరమైన బందోబస్తు ఏర్పాటు చేయాలని ఆదేశించారు

### ఉచిత కంటి వైద్య శిబిరంలో

# కంటి పరీక్ష చేయించుకున్న జిల్లా కలెక్టర్ దీపక్

**వికారాబాద్, మే 30(నినాదం ):**

జిల్లాలో కలెక్టర్ కార్యాలయ సముదాయంలో శంకర కంటి ఆసుపత్రి నానక్ రామ్ గూడా హైదరాబాద్వారు నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిబిరాన్ని జిల్లా కలెక్టర్ సందర్శించారు. ఈ సందర్భంగా శిబిరంలో అందిస్తున్న వైద్య సేవలను పరిశీలించి, వైద్య సిబ్బందితో మాట్లాడి శిబిరం నిర్వహణ, రోగులకు అందుతున్న సౌకర్యాల గురించి వివరాలు తెలుసుకున్నారు.
అనంతరం జిల్లా కలెక్టర్ స్వయంగా కంటి పరీక్ష చేయించుకుని, ప్రతి ఒక్కరూ కంటి ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. ముఖ్యంగా వృద్ధులు, విద్యార్థులు, మధుమేహం వంటి ఆరోగ్య సమస్యలతో బాధపడుతున్న వారు నిర్దిష్ట వ్యవధిలో కంటి పరీక్షలు చేయించుకోవడం అవసరమని తెలిపారు. ఉచిత




కంటి వైద్య శిబిరాల ద్వారా ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందుబాటులోకి వస్తున్నాయని, ఇటువంటి కార్యక్రమాలను సద్వినియోగం చేసుకోవాలని ప్రజలకు పిలుపునిచ్చారు. శిబిరంలో వైద్యులు కంటి పరీక్షలు నిర్వహించి, అవసరమైన వారికి ఉచితంగా మందులు పంపిణీ చేయడంతో పాటు తదుపరి చికిత్సలపై సూచనలు అందించారు.ఈ కార్యక్రమంలో వైద్య ఆరోగ్య శాఖ అధికారి పవిత్ర, ఏ ఓ పర్వీనా బేగం వైద్యులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




# ఉద్యోగి సేవలు చిరస్మరణీయం

## ఎస్పీ స్నేహ మెహ్రా ఐ పి ఎస్

**వికారాబాద్, మే 30(నినాదం ):**

జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలోని డిసిఆర్బి సబ్ఇన్స్పెక్టర్ ఎస్.ఐ గా విధులు నిర్వహిస్తూ, నేడు పదవీ విరమణ పొందుతున్న నరేందర్ రెడ్డి జిల్లా పోలీస్ కార్యాలయంలో ఘనంగా వీడ్కోలు సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి జిల్లా ఎస్పీ శ్రీమతి స్నేహ మెహ్రాఐ పి ఎస్ హాజరై, పదవీ విరమణ పొందుతున్న నరేందర్ రెడ్డి సత్కరించి, జ్ఞాపికను అందించి ఘనంగా సన్మానించారు. పోలీస్ శాఖలో కానిస్టేబుల్ పి సీగా తన ప్రస్థానాన్ని ప్రారంభించి, ఎస్.ఐ స్థాయి వరకు ఎదిగి, ఏకంగా సుమారు 42 సంవత్సరాల పాటు సుదీర్ఘమైన, నిష్కళంకమైన సేవలు అందించిన నరేందర్ రెడ్డి ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ పోలీస్ శాఖలో 42 ఏళ్ల పాటు సుదీర్ఘ సర్వీస్ పూర్తి చేయడం అనేది సామాన్యమైన విషయం కాదని, అది ఎంతో ఓర్పు, క్రమశిక్షణ, వృత్తి పట్ల నిబద్ధత ఉంటేనే సాధ్యమవుతుందని కొనియాడారు. శేష జీవితాన్ని కుటుంబ సభ్యులతో కలిసి ప్రశాంతంగా, ఆయురారోగ్యాలతో, సంతోషంగా గడపాలని ఎస్పీ ఆకాంక్షించారు. ఈ వీడ్కోలు సన్మాన కార్యక్రమంలో డిసిఆర్బి డీఎస్పీ జానయ్య, పరిగి డీఎస్పీ శ్రీనివాస్, జిల్లా పోలీస్ ప్రసిడెంట్ ఆశోక్, డీపీఓ డి పి వో కార్యాలయ సిబ్బంది, ఇతర పోలీస్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# పరిశ్రమల యాజమాన్యం బాధ్యతగా సహాయ సహకారం అందించాలి

## జిల్లా కలెక్టర్ బి.చంద్రశేఖర్

**నలగొండ ప్రతినిధి మే 30 (నినాదం):**

పరిశ్రమలు సామాజిక బాధ్యత గా ప్రజల సంక్షేమానికి తమవంతు సహకారం అందించడం అభినందనీయమని జిల్లా కలెక్టర్ బి.చంద్రశేఖర్ అన్నారు. శనివారం వియాష్ సైంటిఫిక్ లిమిటెడ్ ఫార్మా కంపెనీ తమ కార్పొరేట్ సామాజిక బాధ్యత (CSR) కార్యక్రమంలో భాగంగా నల్లగొండ జిల్లాలోని సంక్షేమ హాస్టళ్లలో నీటి శుద్ధి ప్లాంట్ల ఏర్పాటు కోసం రూ.30.00 లక్షల ఆర్థిక సహాయాన్ని అందించింది. వియాష్ సైంటిఫిక్ లిమిటెడ్ తరఫున హెచ్ఆర్ హెడ్ మోహన్ , ప్లాంట్ హెడ్ కొడాలి అచ్యుత, భాస్కర్ రావు , డిప్యూటీ చీఫ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ శ్రీదేవి,జిల్లా పరిశ్రమల కేంద్రం (DIC) జనరల్ మేనేజర్ సతీష్ తో కలిసి, ఈ ఆర్ ఓ ప్లాంట్లను ఏర్పాటు చేసేందుకు సంబంధించిన CSR చెక్కును జిల్లా కలెక్టర్ కు అధికారికంగా అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్



మాట్లాడుతూ జిల్లా అభివృద్ధికి జిల్లాలో ఉన్న వివిధ కంపెనీలు సహకారం అందించాల్సిన అవసరం ఉందన్నారు.వి యాష్ కంపెనీ లాగే ఇతర కంపెనీలు సైతం ముందుకువచ్చి సామాజిక బాధ్యత గా సహకారం అందించాలని కోరారు. గృహనిర్మాణ శాఖ పి డి రాజ్ కుమార్,ఉపాధి కల్పనాధికారి పద్మ,తదితరులు ఉన్నారు

# తల్లి, శిశు సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యం

**పోషకాహార లోపం ఉన్న చిన్నారులపై ప్రత్యేక దృష్టి పెట్టాలి**

**గర్భిణీలు, బాలింతలకు మెరుగైన సేవలు అందించాలి**

**"అమ్మ మాట – అంగన్వాడి బాట" కార్యక్రమాన్ని ఆకస్మికంగా పరిశీలించిన నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటిల్**

**నాగర్ కర్నూల్ మే 30 ( నినాదం)**

తల్లి, శిశు సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని వంగూరు మండలం కొండారెడ్డిపల్లి గ్రామంలోని అంగన్వాడీ కేంద్రంలో శనివారం నిర్వహించిన "అమ్మ మాట – అంగన్వాడి బాట" కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటిల్, ఆకస్మికంగా సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా కేంద్రంలో గర్భిణీలు, బాలింతలు, చిన్నారులకు అందుతున్న సేవలు, పోషకాహార పంపిణీ, ఆరోగ్య పరిరక్షణ చర్యలు, నమోదు వివరాలు తదితర అంశాలను కలెక్టర్ క్షుణ్ణంగా పరిశీలించారు. అంగన్వాడీ కేంద్రం ద్వారా అమలవుతున్న కార్యక్రమాలపై అధికారులను అడిగి తెలుసుకుని పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గర్భిణీలు, బాలింతలు ఆరోగ్యంగా ఉంటేనే ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణం సాధ్యమవు



తుందని పేర్కొన్నారు. "అమ్మ మాట – అంగన్వాడి బాట" కార్యక్రమం ద్వారా గర్భిణీలు, బాలింతలు, చిన్నారుల ఆరోగ్య పరిస్థితులను నిరంతరం పర్యవేక్షిస్తూ వారికి అవసరమైన పోషకాహారం, వైద్య సేవలు అందేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందన్నారు. అంగన్వాడీ కేంద్రాల ద్వారా అందుతున్న సేవలు ప్రతి అర్హులైన కుటుంబానికి చేరేలా సిబ్బంది కృషి చేయాలని కలెక్టర్ సూచించారు. చిన్నారుల ఎదుగుదల, బరువు, ఎత్తు వంటి వివరాలను క్రమం తప్పకుండా నమోదు చేసి ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఆదేశించారు. పోషకాహార లోపంతో బాధపడుతున్న పిల్లలను గుర్తించి వారికి అవసరమైన అదనపు పోషకాహారం అందించడంతో పాటు వారి ఆరోగ్య పరిస్థితులను నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు. గర్భిణీలు తప్పనిసరిగా ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలని, వైద్యుల సూచనలు పాటించాలని కలెక్టర్ పేర్కొన్నారు. బాలింతలు, గర్భిణీలు పోషకాహారంపై అవగాహన పెంపొందించుకుని ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. సందర్శన సందర్భంగా అంగన్వాడీ కేంద్రంలోని రికార్డులు, హాజరు పట్టికలు, గుడ్లు, పోషకాహార నిల్వలు, పంపిణీ విధానాలను పరిశీలించిన కలెక్టర్ సంబంధిత అధికారులకు పలు సూచనలు చేశారు. కేంద్రానికి వచ్చిన గర్భిణీలు, బాలింతలతో నేరుగా మాట్లాడి వారికి అందుతున్న సేవలపై అభిప్రాయాలు తెలుసుకున్నారు. సమస్యలు ఏవైనా ఉంటే వెంటనే సంబంధిత అధికారుల దృష్టికి తీసుకురావాలని సూచించారు. గ్రామీణ ప్రాంతాల్లో తల్లి, శిశు ఆరోగ్యంపై మరింత అవగాహన కల్పిస్తూ ఆరోగ్యకర సమాజ నిర్మాణానికి కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో, మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారులు, వైద్య సిబ్బంది, ఐసీడీఎస్ అధికారులు, అంగన్వాడీ కార్యకర్తలు, ఆశా వర్కర్లు, గ్రామ ప్రజా ప్రతినిధులు మరియు గ్రామస్తులు పాల్గొన్నారు

# వంటింట్లోని సంజీవని..
# ఈ ఆకులు నమిలితే.!

**వైద్య నిపుణులు ఆయుర్వేద నివేదికల ప్రకారం.. తులసి ఆకులలో విటమిన్ సి, జింక్, ఐరన్ క్లోరోఫిల్ పుష్కలంగా ఉంటాయి. తులసి ఆకులలో ఉండే యాంటీ-బ్యాక్టీరియల్, యాంటీ-వైరల్ రోగనిరోధక శక్తిని పెంచే గుణాలు మన శరీరానికి ఒక అద్భుతమైన రక్షణ కవచంలా పనిచేస్తాయి. ప్రతిరోజూ క్రమం తప్పకుండా కొన్ని తులసి ఆకులను తీసుకోవడం వల్ల కలిగే ఆ 5 అద్భుతమైన ఆరోగ్య ప్రయోజనాలు ఏంటో ఇప్పుడు వివరంగా తెలుసుకుందాం.**





1. రోగనిరోధక శక్తి పెరుగుదల
తులసి ఆకులలో ఉండే అద్భుతమైన యాంటీఆక్సిడెంట్లు శరీరంలో వ్యాధి నిరోధక శక్తిని వేగంగా పెంచుతాయి. వాతావరణం మారినప్పుడు వచ్చే సీజనల్ వ్యాధులు, ఇన్ఫెక్షన్ల బారిన పడకుండా ఇవి మనల్ని కాపాడతాయి. ముఖ్యంగా జలుబు, దగ్గు, గొంతు నొప్పి మరియు శ్వాసకోశ సమస్యలతో బాధపడేవారు తులసి ఆకుల రసాన్ని లేదా తులసి టీ తాగడం వల్ల తక్షణ ఉపశమనం లభిస్తుంది.

2. ఒత్తిడి, ఆందోళనల నుండి విముక్తి
ప్రస్తుత ఆధునిక జీవనశైలిలో చాలా మంది మానసిక ఒత్తిడి, యాంగ్జైటీతో సతమతమవుతున్నారు. తులసి ఆకులలో 'అడాప్టోజెన్' అనే ప్రత్యేక గుణాలు ఉన్నాయి. ఇవి శరీరంలో కార్టిసాల్ (ఒత్తిడి హార్మోన్) స్థాయిలను అదుపులో ఉంచి, మెదడును ప్రశాంతపరుస్తాయి. రోజుకు 4-5 తులసి ఆకులను నమలడం వల్ల మానసిక ప్రశాంతత లభిస్తుంది.

3. అద్భుతమైన జీర్ణక్రియ తులసి ఆకులు జీర్ణవ్యవస్థను చురుగ్గా ఉంచుతాయి. ఇవి కడుపులో గ్యాస్, ఎసిడిటీ, కడుపు ఉబ్బరం వంటి సమస్యలను దూరం చేయడంలో సహాయపడతాయి. కాలేయంలోని వ్యర్థాలను బయటకు పంపి, శరీరాన్ని డిటాక్సిఫై చేయడంలో తులసి అద్భుతంగా తోడ్పడుతుంది.

4. నోటి ఆరోగ్యం -- దుర్వాసన దూరం:
తులసిలో ఉండే యాంటీ-మైక్రోబియల్ గుణాలు నోటిలోని హానికరమైన బ్యాక్టీరియాను నాశనం చేస్తాయి. దంతాల సమస్యలు, చిగుళ్ల వాపు మరియు నోటి దుర్వాసనతో బాధపడేవారు రోజూ కొన్ని తులసి ఆకులను నమలడం వల్ల నోటి ఆరోగ్యం మెరుగవుతుంది. ఇది ఒక సహజమైన మౌత్ ఫ్రెషనర్‌గా పనిచేస్తుంది.

5. గుండె ఆరోగ్యానికి రక్షణ:
రక్తపోటు కొలెస్ట్రాల్ స్థాయిలను అదుపులో ఉంచడంలో తులసి కీలక పాత్ర పోషిస్తుంది. ఇందులోని యాంటీఆక్సిడెంట్లు రక్తనాళాలలో కొవ్వు పేరుకుపోకుండా అడ్డుకుంటాయి. తద్వారా గుండె పనితీరు మెరుగై, గుండె జబ్బులు వచ్చే ప్రమాదం చాలా వరకు తగ్గుతుంది.

తులసి ఆకులను తీసుకునేటప్పుడు పాటించాల్సిన ముఖ్యమైన జాగ్రత్త:
తులసి ఆకులలో స్వల్ప మొత్తంలో 'పాదరసం' ఐరన్ ఉంటాయి. కాబట్టి, తులసి ఆకులను పళ్లతో విపరీతంగా నమలకూడదు. అలా నమలడం వల్ల దంతాల ఎనామిల్ దెబ్బతినే అవకాశం ఉంది. అందుకే, తులసి ఆకులను నోట్లో వేసుకుని నేరుగా మింగేయడం లేదా వాటిని నీటిలో మరిగించి కషాయంలా తాగడం అత్యంత శ్రేయస్కరం.

# వేసవిలో ఈ పండు అమృతం!
## వడదెబ్బ, డీహైడ్రేషన్ నుండి రక్షణకు బెస్ట్ ఆప్షన్..

**ఎండకాలం వచ్చిందంటే చాలు భానుడి భగభగలకు శరీరం త్వరగా అలసిపోతుంది. చెమట రూపంలో నీరు ఎక్కువగా బయటకు పోవడం వల్ల శరీరంలో ద్రవాల శాతం తగ్గి డీహైడ్రేషన్, వడదెబ్బ వంటి సమస్యలు తలెత్తుతాయి. ఈ కాలంలో మనల్ని మనం కాపాడుకోవడానికి కేవలం నీళ్లు తాగడమే కాకుండా, నీటిశాతం ఎక్కువగా ఉండే పండ్లను ఆహారంలో భాగం చేసుకోవాలి. అలాంటి పండ్లలో అనాస పండు (పైనాపిల్) అత్యంత ఉత్తమమైనదని ఆరోగ్య నిపుణులు సూచిస్తున్నారు. తీపి, వగరు కలగలిసిన అద్భుతమైన రుచితోపాటు ఇది వేసవి ఆరోగ్యానికి ఒక పెద్ద నిధి లాంటిది.**



**డీహైడ్రేషన్, వడదెబ్బకు అడ్డుకట్ట:**

నిపుణుల సమాచారం ప్రకారం, పైనాపిల్‌లో దాదాపు 85 శాతం నీటి పరిమాణం ఉంటుంది. వేసవి ఎండల్లో దీన్ని క్రమం తప్పకుండా తీసుకోవడం వల్ల శరీరంలో నీటి కొరత ఏర్పడకుండా ఉంటుంది. ఇది శరీర ఉష్ణోగ్రతను నియంత్రణలో ఉంచి వడదెబ్బ తగలకుండా రక్షిస్తుంది. ఎండ తీవ్రతకు నీరసించిపోయిన వారికి పైనాపిల్‌లోని సహజ చక్కెరలు, కార్బోహైడ్రేట్లు తక్షణ శక్తిని అందిస్తాయి.

**జీర్ణక్రియకు మేలు, రోగనిరోధక శక్తికి బూస్ట్:**



ఎండకాలంలో చాలా మంది జీర్ణసంబంధిత సమస్యలతో బాధ పడుతుంటారు. పైనాపిల్‌లో బ్రోమెలైన్ అనే ప్రత్యేక ఎంజైమ్ ఉంటుంది. ఇది మనం తినే ఆహారంలోని ప్రొటీన్లను సులభంగా విచ్ఛిన్నం చేసి జీర్ణక్రియను వేగవంతం చేస్తుంది. కడుపు ఉబ్బరాన్ని తగ్గిస్తుంది. అంతేకాకుండా, ఇందులో ఉండే విటమిన్-సి మరియు యాంటీ ఆక్సిడెంట్లు వేసవిలో వచ్చే వివిధ రకాల ఇన్ఫెక్షన్ల నుండి శరీరాన్ని కాపాడి, రోగనిరోధక శక్తిని బలపరుస్తాయి.

**చర్మ సౌందర్యానికి, బరువు తగ్గడానికి ఉపయోగకరం:**

ఎండల వల్ల చర్మం జీవం కోల్పోవడం, ట్యాన్ అవ్వడం సహజం. పైనాపిల్‌లోని విటమిన్-సీ కొల్లాజెన్ ఉత్పత్తిని పెంచి చర్మాన్ని యవ్వనంగా, కాంతివంతంగా ఉంచుతుంది. అలాగే, ఇందులో క్యాలరీలు చాలా తక్కువగా ఉండి, ఫైబర్ (పీచు పదార్థం) ఎక్కువగా ఉంటుంది. ఇది తిన్న తర్వాత కడుపు నిండిన అనుభూతిని కలిగించి, అనవసరపు ఆకలిని తగ్గిస్తుంది, తద్వారా బరువు తగ్గాలనుకునే వారికి ఇది ఒక మంచి స్నాక్ ఆప్షన్.

**ఎలా తీసుకోవాలి?..**
పైనాపిల్‌ను ముక్కలుగా కోసుకుని నేరుగా తినవచ్చు, లేదా సలాడ్లలో వాడుకోవచ్చు. ఇంకాస్త చల్లదనం కావాలనుకునే వారు ఎలాంటి కృత్రిమ చక్కెరలు కలపకుండా పైనాపిల్ జ్యూస్ రూపంలో కూడా దీన్ని సేవించవచ్చు. కాబట్టి ఈ వేసవిలో వడదెబ్బ బారిన పడకుండా ఆరోగ్యంగా ఉండాలంటే మీ డైలీ డైట్‌లో పైనాపిల్‌ను తప్పకుండా చేర్చుకోండి!



# డంపు యార్డులో బయోమైనింగ్ పనులపై కమిషనర్ ప్రఫుల్ దేశాయ్ సమీక్ష
## వ్యర్థాల నిర్మూలన వేగవంతం చేయాలని ఆదేశాలు.. పొగ, మంటల నియంత్రణకు ప్రత్యేక చర్యలు

**కరీంనగర్, మే30(నినాదం):** కరీంనగర్ నగరాన్ని పరిశుభ్రంగా, పర్యావరణ హితంగా తీర్చిదిద్దే లక్ష్యంతో నగరపాలక సంస్థ చేపడుతున్న వ్యర్థాల నిర్వహణ పనులను కమిషనర్ ప్రఫుల్ దేశాయ్ శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా నగర బైపాస్ రోడ్డులో ఉన్న డంపు యార్డును ఇంజినీరింగ్, పారిశుధ్య శాఖ అధికారులతో కలిసి సందర్శించారు. డంపు యార్డులో పేరుకుపోయిన పాత వ్యర్థాల తొలగింపునకు యంత్రాల సహాయంతో కొనసాగుతున్న బయోమైనింగ్ ప్రక్రియ పురోగతిని స్వయంగా పరిశీలించిన కమిషనర్, ఇప్పటివరకు ఎంత మేర వ్యర్థాలను



నిర్మూలించారనే వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. పనులను మరింత వేగవంతంగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు, కాంట్రాక్టర్ ప్రతినిధులకు సూచించారు. అనంతరం డంపు యార్డులో కొన్ని ప్రాంతాల్లో వ్యర్థాల నుంచి వెలువడుతున్న వాయువుల కారణంగా ఏర్పడిన మంటలు, పొగను పరిశీలించారు. పరిసర ప్రాంతాల ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా వెంటనే పొగను అదుపులోకి తీసుకురావాలని సిబ్బందిని ఆదేశించారు. అలాగే నిరంతర పర్యవేక్షణతో అగ్నిమాపక భద్రతా చర్యలను కట్టుదిట్టంగా అమలు చేయాలని సూచించారు. ఈ సందర్భంగా కమిషనర్ ప్రఫుల్ దేశాయ్ మాట్లాడుతూ, వ్యర్థాల సమస్యకు శాశ్వత పరిష్కారం చూపే దిశగా నగరపాలక సంస్థ చర్యలు చేపడుతోందని తెలిపారు. బయోమైనింగ్ ప్రక్రియను వేగవంతం చేయడం ద్వారా డంపు యార్డు ప్రభావం నుంచి స్థానిక ప్రజలకు త్వరలోనే ఉపశమనం కల్పిస్తామని పేర్కొన్నారు.

# నినాదం మార్కెట్

## ఇండిగో నష్టం రూ.2,537 కోట్లు



దేశీయ అతిపెద్ద విమానయాన సంస్థ ఇండిగో, జనవరి- మార్చి త్రైమాసికానికి రూ.2,537 కోట్ల నష్టాన్ని నమోదు చేసింది. డాలరుతో పోలిస్తే రూపాయి మారకపు విలువ క్షీణించడం, కార్మిక చట్టంలో మార్పులు, కార్యకలాపాల నిర్వహణలో సవాళ్లు ఇందుకు కారణమయ్యాయి. 2024-25 ఇదే కాలంలో సంస్థ రూ.3,067.50 కోట్ల నికర లాభాన్ని ఆర్జించడం గమనార్హం. ఏడాది వ్యవధిలో మొత్తం ఆదాయం రూ.23,097.50 కోట్ల నుంచి 3% పెరిగి రూ.23,830.70 కోట్లకు చేరింది. 2025-26 పూర్తి ఆర్థిక సంవత్సరానికి ఇండిగో రూ.2,393.60 కోట్ల నష్టాన్ని చవిచూసింది. 2024-25లో రూ.7,502.50 కోట్ల నికర లాభాన్ని సంస్థ నమోదు చేసింది. అయితే గత ఆర్థిక సంవత్సరంలో ఆదాయం 6.4% పెరిగి రూ.89,513.40 కోట్లకు చేరింది.

**నష్టం ఎందుకంటే..:**
2025-26లో విదేశీ మారకపు ద్రవ్యం రూపంలో రూ.8,100 కోట్ల నష్టం వచ్చిందని కంపెనీ తెలిపింది. 2025 డిసెంబరులో విమాన సర్వీసుల్లో ఏర్పడిన భారీ అంతరాయాల వల్ల, రూ.580 కోట్ల ప్రతికూల ప్రభావం పడిందని వెల్లడించింది. కొత్త కార్మిక చట్టాల అమలుకు సంబంధించిన వ్యయాలు రూ.1,200 కోట్లుగా నమోదయ్యాయి. '2025-26లో చాలా సవాళ్లతో కూడిన పరిస్థితిని ఎదుర్కొన్నాం. ఈ పరిణామాలే లాభదాయకతపై ప్రభావం చూపాయి. అయితే మా సీట్ల సామర్థ్యం 9.5% పెరిగింద'ని ఇండిగో ఎండీ రాహుల్ భాటియా తెలిపారు.

## తాజ్ జీవీకే ఆదాయం
# రూ.161 కోట్లు

TAJGVK
TAJGVK Hotels & Resorts Limited

ఆతిథ్య రంగంలోని తాజ్ జీవీకే హోటల్స్ అండ్ రిసార్ట్స్, మార్చి త్రైమాసికంలో రూ.161.30 కోట్ల ఆదాయం, రూ.319.75 కోట్ల నికర లాభాన్ని ప్రకటించింది. గ్రీన్‌వుడ్స్ ప్యాలెసెస్ అండ్ రిసార్ట్స్‌లో సంస్థ అదనంగా 2.01% వాటా కొనుగోలు చేసి, తన మొత్తం వాటాను 51 శాతానికి పెంచుకోవడంతో, సంస్థకు అనుబంధంగా మారింది. ఈ కొనుగోలు ద్వారా రూ.282.64 కోట్ల అసాధారణ లాభం తాజ్ జీవీకే కు కలిసొచ్చింది. 2025-26 పూర్తి ఆర్థిక సంవత్సరానికి ఆదాయం రూ.517.02 కోట్లు, నికర లాభం రూ.410.27 కోట్లుగా ఉన్నాయి. హైదరాబాద్‌లోని తాజ్ దక్కన్, చెన్నైలోని తాజ్ క్లబ్ హౌస్, తాజ్ చండీగఢ్‌లలో రూ.8.01 కోట్లతో పునరుద్ధరణ పనులు పూర్తి చేసినట్లు సంస్థ వెల్లడించింది.

# టెస్లా కార్లపై ఏకంగా రూ.9లక్షల తగ్గింపు.. ఎందుకో తెలుసా?

ప్రముఖ ఎలక్ట్రిక్ కార్ల తయారీ సంస్థ టెస్లా భారత మార్కెట్లో తన మోడల్ వై కారు ధరను ఏకంగా రూ.9 లక్షల మేర భారీగా తగ్గించింది. దేశంలో ఆశించిన స్థాయిలో విక్రయాలు జరగకపోవడంతో కంపెనీ ఈ సంచలన నిర్ణయం తీసుకుంది.

భారత ఆటోమొబైల్ రంగంలో గట్టి పోటీని ఎదుర్కొనేందుకు సదరు సంస్థ తన వ్యూహాన్ని పూర్తిగా మార్చేసింది. మార్కెట్లో డిమాండ్ ఒక్కసారిగా పడిపోవడంతో ఈ నిర్ణయం తీసుకోక తప్పలేదు. వినియోగదారులను ఆకర్షించేందుకు సరికొత్త ధరలతో మార్కెట్లోకి వస్తోంది.

ఈ భారీ తగ్గింపుతో మోడల్ వై ప్రారంభ ధర ఇప్పుడు ప్రీమియం కొనుగోలుదారులకు మరింత అందుబాటులోకి వచ్చింది. ధరల తగ్గింపుతో పాటు భారతదేశంలో తన కార్ల శ్రేణిని కూడా టెస్లా పునర్వ్యవస్థీకరించింది. కొత్త వేరియంట్లను ప్రవేశపెడుతూ పాత వాటి స్థానంలో మార్పులు చేసింది. గత కొన్ని నెలలుగా దేశీయ మార్కెట్లో ఈ కార్ల అమ్మకాలు చాలా మందకొడిగా సాగుతున్నాయి. భారీ ధరల కారణంగా చాలా మంది వాహన ప్రియులు ఇతర కంపెనీల వైపు మొగ్గు చూపారు. ఈ పరిస్థితిని అధిగమించేందుకు కంపెనీ యాజమాన్యం వ్యూహాత్మకంగా అడుగులు వేస్తోంది.

టెస్లా తీసుకున్న ఈ నిర్ణయం వల్ల దేశంలోని ఇతర లగ్జరీ ఎలక్ట్రిక్ కార్ల కంపెనీలపై తీవ్ర ప్రభావం పడే అవకాశం ఉంది. ముఖ్యంగా టాటా, మహీంద్రా వంటి స్థానిక సంస్థలతో పాటు జర్మన్ కార్ల తయారీ సంస్థలకు ఇది గట్టి పోటీని ఇస్తుందని మార్కెట్ నిపుణులు భావిస్తున్నారు. ధరల యుద్ధం ప్రారంభం



కావడం వల్ల అంతిమంగా వినియోగదారులకే ఎక్కువ లాభం చేకూరనుంది. భారతదేశంలో ఎలక్ట్రిక్ వాహనాలకు క్రమంగా ఆదరణ పెరుగుతున్న తరుణంలో ఈ తగ్గింపు మార్కెట్ గమనాన్ని పూర్తిగా మార్చవచ్చు.

చౌక ధరలకే అత్యాధునిక సాంకేతికత కలిగిన కార్లను అందించడం ద్వారా మార్కెట్ వాటాను పెంచుకోవాలని టెస్లా యోచిస్తోంది. రానున్న రోజుల్లో షోరూమ్‌లలో బుకింగ్స్ భారీగా పెరిగే అవకాశం ఉందని డీలర్లు అంచనా వేస్తున్నారు. ఏదేమైనా అంతర్జాతీయ మార్కెట్లో అగ్రగామిగా ఉన్న సంస్థ భారత్‌లో పట్టు సాధించేందుకు ఇంతలా తగ్గడం ఇదే మొదటిసారి. ఈ కొత్త ధరలు నేటి నుంచే అమలులోకి వస్తాయని సమాచారం. మరి ఈ భారీ ఆఫర్ తో టెస్లా అనుకున్న లక్ష్యాన్ని అందుకుంటుందో లేదో చూడాలి.

# స్లీపర్ టికెట్‌తో ఏసీ కోచ్‌లో ప్రయాణం..
## ఈ ప్రత్యేక రైల్వే సౌకర్యం గురించి మీకు తెలుసా?

**ఉష్ణోగ్రతలు నిరంతరం పెరుగుతూనే ఉన్నాయి. ఇలాంటి పరిస్థితుల్లో రైలులో ముఖ్యంగా స్లీపర్ క్లాస్‌లో ప్రయాణించడం నిజంగా ఒక సవాలు. అయితే స్లీపర్ క్లాస్ టిక్కెట్‌తో ఏసీలో ప్రయాణించే అవకాశాన్ని రైల్వే మీకు అందిస్తోందని చెబితే మీరు నమ్మలేకపోవచ్చు. ఇది అక్షరాలా నిజం. మీరు కొన్ని అర్హతలను కలిగి ఉంటే ఈ రైల్వే సదుపాయాన్ని సద్వినియోగం చేసుకోవచ్చు. ఈ మండుటెండలో రైలు ప్రయాణికులకు ఈ సౌకర్యం ఒక పెద్ద ఊరట. ప్రస్తుతం వేసవి సెలవులు కూడా కొనసాగుతున్నాయి. దీంతో చాలా మంది ప్రయాణాలు ప్రారంభించడానికి ఇది సరైన సమయం.**



అయితే, ఏసీ క్లాస్ రైలు టిక్కెట్లు దొరకనప్పుడు సమస్య తలెత్తుతుంది. ముఖ్యంగా వేసవిలో ఏసీ క్లాస్ టిక్కెట్లు త్వరగా అమ్ముడైపోతాయి. అలాగే కుటుంబంతో స్లీపర్ క్లాస్‌లో ప్రయాణించడం చాలా కష్టం. స్లీపర్ క్లాస్ టిక్కెట్లుతో ఏసీ సీట్లు లభిస్తాయా లేదా అనేదే మనసులో మెదిలే ఏకైక ప్రశ్న. ఈ విషయానికి సంబంధించి రైల్వే అధికారులు కొన్ని అనుకూలమైన నిబంధనలను పేర్కొన్నారు.

**షరతులకు లోబడి మీరు ఏసీలో ప్రయాణించవచ్చు:**

మీ వద్ద స్లీపర్ క్లాస్ టికెట్ ఉన్నప్పటికీ, మీరు ఏసీలో ప్రయాణించవచ్చని ఒక రైల్వే అధికారి వివరించారు. దీని కోసం మీరు టీటీఈతో మాట్లాడవచ్చు. కానీ ఖాళీ సీట్లు ఉంటేనే మీకు ఏసీ సీటు కేటాయిస్తారు. ఏసీ కోచ్‌లో ఖాళీ సీట్లు ఉంటే టీటీఈ మీ టికెట్‌ను అప్‌గ్రేడ్ చేయగలరు. అలాగే ఛార్జీలలోని వ్యత్యాసాన్ని చెల్లించిన తర్వాత మీరు స్లీపర్ క్లాస్ నుండి ఏసీకి ప్రయాణించడానికి అర్హత పొందవచ్చు. అయితే, ఏసీ కోచ్ అప్పటికే నిండిపోయి ఉంటే మీరు మీ టికెట్‌ను అప్‌గ్రేడ్ చేసుకోలేరు. ఉదాహరణకు స్లీపర్ క్లాస్ ఛార్జీ రూ.400, ఏసీ ఛార్జీ రూ.1,200 అయితే, మీ టికెట్‌ను అప్‌గ్రేడ్ చేసుకోవడానికి మీరు వ్యత్యాసం అంటే రూ.800 చెల్లించాల్సి ఉంటుంది.

**అడగకుండా ఎక్కితే ఏమవుతుంది?**
ఒక రైల్వే అధికారి వివరించిన దాని ప్రకారం, టీటీఈ మీ టిక్కెట్టును అప్‌గ్రేడ్ చేసి మిమ్మల్ని ఏసీ కోచ్ ఎక్కడానికి అనుమతించినప్పటికీ, మీరు టీటీఈని సంప్రదించకుండా ఏసీ కోచ్‌లో ప్రయాణించినట్లయితే కఠిన చర్యలు తీసుకోవచ్చు. అటువంటి సందర్భంలో టీటీఈ ప్రయాణికుడి నుండి ఛార్జీల వ్యత్యాసాన్ని వసూలు చేయడమే కాకుండా, జరిమానా కూడా విధించవచ్చు. అయితే, ప్రయాణికుడు కోచ్ ఎక్కడానికి సరైన కారణం చూపిస్తే, జరిమానా విధించకుండా వారిని తర్వాతి స్టేషన్‌లో స్లీపర్ కోచ్‌కి వెనక్కి పంపవచ్చు.

**రైల్వే నియమం ఏమి చెబుతోంది?**

భారతీయ రైల్వే నియమాల ప్రకారం.. ప్రయాణికులు తమ టిక్కెట్ తరగతికి సంబంధించిన కోచ్‌లోనే ప్రయాణించాలి. టిటిఇ మీ టిక్కెట్‌ను అప్‌గ్రేడ్ చేసే వరకు మీరు మీ కోచ్‌లోనే ఉండాలి. టిటిఈ స్లీపర్, ఏసీ మధ్య ఉన్న ఛార్జీని వసూలు చేసి, మీ టిక్కెట్‌ను అప్‌గ్రేడ్ చేసిన తర్వాత మాత్రమే మీరు మీ కోచ్ నుండి ఏసీకి మారవచ్చు. రైల్వే నియమాల ప్రకారం.. టీటీఈ అనుమతి లేకుండా అలా చేస్తే, అదనపు ఛార్జీతో పాటు జరిమానా కూడా విధిస్తారు.

## దేశంలో నంబర్ వన్
# 'క్రిటికల్ కేర్ ఆస్పత్రి'గా
## రిలయన్స్ ఫౌండేషన్ హాస్పిటల్




ముంబయిలోని సర్ హెచ్‌ఎన్ రిలయన్స్ ఫౌండేషన్ ఆస్పత్రి అరుదైన ఘనతను సాధించింది. 'టైమ్స్ ఆఫ్ ఇండియా' నిర్వహించిన ఆల్ ఇండియా క్రిటికల్ కేర్ హాస్పిటల్ ర్యాంకింగ్ సర్వే-2026లో దేశంలోనే అగ్రస్థానంలో నిలిచింది. ఇది తమకు అత్యంత గర్వించదగిన క్షణమని పేర్కొంటూ రిలయన్స్ ఫౌండేషన్ హాస్పిటల్ ఇన్‌స్టాలో ఓ వీడియోని పోస్టు చేసింది. ఇది ప్రతి భారతీయుడికి ప్రపంచ స్థాయి వైద్య సేవల్ని అందుబాటులో ఉంచాలనే తమ సంస్థ వ్యవస్థాపకురాలు నీతా అంబానీ గొప్ప సంకల్పం, నిబద్ధతకు దక్కిన గౌరవంగా పేర్కొంది. కేవలం క్రిటికల్ కేర్ మాత్రమే కాకుండా వైద్య రంగంలోని ప్రధాన స్పెషాలిటీల్లో కూడా తమ ఆసుపత్రి జాతీయ స్థాయిలో అగ్రస్థానాన్ని సొంతం చేసుకున్నట్లు తెలిపింది. కార్డియాక్ సైన్సెస్, గ్యాస్ట్రోఎంటరాలజీ, హెపటాలజీ, అంకాలజీ, న్యూరోసైన్సెస్, ఎమర్జెన్సీ అండ్ ట్రామా, అబ్‌స్టెట్రిక్ అండ్ గైనకాలజీ, నెఫ్రాలజీ, పీడియాట్రిక్స్, యూరాలజీ తదితర ప్రముఖ స్పెషాలటీల్లో సాధించిన అగ్రశ్రేణి ర్యాంకింగ్స్.. తమ ఆస్పత్రిలో వైద్య నిపుణత, అధునాతన సాంకేతికతకు నిదర్శనమని పేర్కొంది. ఈ అపూర్వ విజయానికి కారణమైన తమ ఆస్పత్రిలో పనిచేసే గొప్ప వైద్యులు, నర్సులు, ఇతర సిబ్బందితో పాటు తమపై విశ్వాసం ఉంచిన రోగులు, వారి కుటుంబాలకు కృతజ్ఞతలు తెలిపింది. అందరం కలిసి దేశమంతా వైద్య ప్రమాణాలను ఉన్నత స్థాయికి తీసుకెళ్దామని పేర్కొంది.

www.ninadam.in
నినాదం
నిఖార్సైన జర్నలిజం


## పొగాకు ఉత్పత్తులపై అప్రమత్తత అవసరం

- గుండె జబ్బులు, పక్షవాతం వంటి ప్రాణాంతక వ్యాధులకు కారణం
- మెడికవర్ ఆసుపత్రుల గుండెవ్యాధి నిపుణుడు డా. అనీష్ పబ్బా



**కరీంనగర్, మే 30(నినాదం)**
ప్రపంచ పొగాకు వ్యతిరేక దినోత్సవం సందర్భంగా మెడికవర్ ఆసుపత్రుల గుండెవ్యాధి నిపుణుడు డా. అనీష్ పబ్బా ప్రజలకు అప్రమత్తత సందేశం ఇచ్చారు. పొగాకు వినియోగం గుండెపోటు, పక్షవాతం, రక్తనాళాల వ్యాధులు తదితర తీవ్రమైన ఆరోగ్య సమస్యలకు ప్రధాన కారణమని తెలిపారు. ఈ ఏడాది ప్రపంచ ఆరోగ్య సంస్థ ప్రకటించిన "ఆకర్షణ ముసుగును తొలగిద్దాం, పొగాకు, నికోటిన్ వ్యసనాన్ని అరికడదాం" అనే అంశానికి అనుగుణంగా యువతను ఆకర్షించేందుకు రంగురంగుల ప్యాకెట్లు, రుచులు, డిజిటల్ ప్రచారాలను పొగాకు సంస్థలు వినియోగిస్తున్నాయని పేర్కొన్నారు. ధూమపానం వల్ల రక్తనాళాలు దెబ్బతిని రక్తపోటు, గుండె సంబంధిత వ్యాధుల ప్రమాదం పెరుగుతుందని, ధూమపానం మానేయడం ద్వారా గుండె ఆరోగ్యాన్ని గణనీయంగా మెరుగు పరుచుకోవచ్చని చెప్పారు. అలాగే పరోక్ష ధూమపానం కుటుంబ సభ్యుల ఆరోగ్యానికీ హానికరమని హెచ్చరించారు. యువత, విద్యార్థులు, తల్లిదండ్రులు పొగాకు ఉత్పత్తుల ప్రమాదాలపై అవగాహన పెంచుకుని ఆరోగ్యకరమైన జీవనశైలిని అలవర్చుకోవాలని సూచించారు. పొగాకు రహిత సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు.



## ఘనంగా 'అమ్మ మాట అంగన్వాడి బాట'

**వెల్గటూర్, మే30(నినాదం న్యూస్):**
మహిళా వారోత్సవాలలో భాగంగా మహిళా అభివృద్ధి,శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో వెల్గటూర్ సెక్టార్ లోని రాజక్క పల్లి అంగన్వాడి సెంటర్లో శనివారం అమ్మ మాట అంగన్వాడి బాట కార్యక్రమం గ్రామ సర్పంచ్ దోరిశెట్టి మల్లేశం అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. కార్యక్రమాన్ని ఉద్దేశించి గ్రామ సర్పంచ్ మాట్లాడుతూ.. పిల్లల తల్లిదండ్రులకు అవగాహన కల్పిస్తూ అంగన్వాడి సెంటర్లో వారి పిల్లలను చేర్పించి స్వేచ్ఛ యుత వాతావరణంలో వారి బాల్యం ఎదుగుదలకు కృషి చేయాలని కోరారు.మూడు నుండి ఆరు సంవత్సరాల పిల్లలను అంగన్వాడి సెంటర్లో చేర్పించి వారి యొక్క శారీరక ,మానసిక ,సామాజిక ,సృజనాత్మక అభివృద్ధికి తల్లిదండ్రులు కృషి చేయాలని వెల్గటూర్ సెక్టార్ 1 సూపర్వైజర్ స్వప్న అన్నారు. కార్యక్రమంలో పిల్లలకు విద్యా రంబు సర్టిఫికెట్ ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ దోరిశెట్టి తిరుమల,పిల్లల తల్లిదండ్రులు,,పిల్లలు,ఆయా,తదితరులు పాల్గొన్నారు.



## కాళేశ్వరం ట్రస్ట్ బోర్డు సభ్యుడిగా తాటిపల్లి రాజన్న

- అట్టహాసంగా ప్రమాణ స్వీకారం...
- వేద పండితుల ఆశీర్వాదంతో బాధ్యతల స్వీకరణ..

**జమ్మికుంట, మే 30 (నినాదం)**
ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన కాళేశ్వరం ముక్తీశ్వర స్వామి దేవస్థానం నూతన ట్రస్ట్ బోర్డు మెంబర్గా హుజురాబాద్ పట్టణ కేంద్రానికి చెందిన తాటిపెల్లి రాజన్న శనివారం ఘనంగా ప్రమాణ స్వీకారం చేశారు. ఆలయ ప్రాంగణంలో ట్రస్ట్ చైర్మన్ అవదానుల మోహన్ శర్మ ఈఓ మహేష్తో పాటు వేద పండితుల మంత్రోచ్చారణలు, మంగళవాయిద్యాల నడుమ అధికారులు ఆయన చేత పదవీ ప్రమాణ స్వీకారం చేయించారు. అంతకుముందు రాజన్న దంపతులు స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయనను ముఖ్య నాయకులు, ముత్తారం, హుజురాబాద్ మండల ప్రజా ప్రతినిధులు శాలువాలు, పూలమాలలతో ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం తాటిపెల్లి రాజన్న మాట్లాడుతూ దక్షిణ కాశీగా పేరొందిన కాళేశ్వరం దేవస్థాన ట్రస్ట్ బోర్డు మెంబర్గా సేవ చేసే భాగ్యం దక్కడం తన పూర్వజన్మ సుకృతమన్నారు. తన నియామకానికి సహకరించిన రాష్ట్ర మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబుకు పీసీసీ ప్రధాన కార్యదర్శి దుద్దిళ్ల శ్రీను బాబుకు మంథని నియోజకవర్గ పెద్దలకు, ప్రజాప్రతినిధులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఆలయానికి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా మెరుగైన వసతుల కల్పనకు, అలాగే దేవాలయ సమగ్ర అభివృద్ధికి పాలకమండలి సభ్యులతో కలిసి శాయశక్తులా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాళేశ్వరం దేవస్థానం చైర్మన్తో పాటు డైరెక్టర్లు, ప్రముఖులు, ఆలయ అధికారులు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## భాస వేణుగోపాల్ యాదవ్ను ఘనంగా సన్మానం

**మెట్పల్లి మే 30 ( నినాదం)**
తెలంగాణ పంచాయతీ రాజ్ ట్రిబ్యునల్ సభ్యుడిగా భాస వేణుగోపాల్ యాదవ్ నియమితుడైన సందర్భంగా, శనివారం మెట్ పల్లి పట్టణంలో ఘనంగా సన్మానం జరిగింది. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు న్యాయవాది కొమిరెడ్డి లింగారెడ్డి నివాసంలో జరిగిన కార్యక్రమంలో వేణుగోపాల్ను పూలమాలలు శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా లింగారెడ్డి మాట్లాడుతూ గత 20 సంవత్సరాలుగా తెలంగాణ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి అనుచరునిగా పలు రాజకీయ కార్యక్రమాల్లో పాల్గొని, కాంగ్రెస్ పార్టీ లో వివిధ పదవులు చేపట్టినందుకు, ఇప్పుడు ఇలాంటి ప్రతిష్టాత్మక అవకాశాన్ని పొందడం గర్వకారణం అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ పట్టణ అధ్యక్షులు జట్టి లింగం, కాంగ్రెస్ సీనియర్ నాయకులు దొంతుల వెంకటేష్, తూర్పు రాములు, సీనియర్ రిటైర్డ్ కార్యదర్శులు కుండేళ్ళ మురళి సుభాష్, మాజీ గ్రామ పంచాయతీ సభ్యులు పుప్పాల శంకర్, స్టేట్ లీగల్ సెల్ సభ్యులు, ప్రముఖ న్యాయవాదులు అల్లాల సత్యనారాయణ, దినేష్ కీర్తి, 11వ వార్డు బీసీ నాయకులు ఏషాల రాజశేఖర్ రెడ్డి, ఖమ్మం నాగరాజు వెంకటేష్, మైనార్టీ నాయకుడు ఫెరోజ్, రైతు నాయకులు అంజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.




## ఘనంగా జన హృదయ నేత దుద్దిల్ల శ్రీధర్ బాబు జన్మదిన వేడుకలు

**జమ్మికుంట, మే 30 (నినాదం)**
రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు జన్మదినాన్ని పురస్కరించుకొని స్థానిక జమ్మికుంట గాంధీ చౌరస్తాలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు సుంకరి రమేష్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. చౌరస్తాలో స్థానిక కాంగ్రెస్ నేతలు భారీ ఎత్తున పాల్గొని కేక్ కట్ చేసి స్వీట్స్ పంపిణీ చేసి సంబరాలు చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నేతలు మాట్లాడుతూ నిస్వార్థంగా నిజాయితీగా రాష్ట్ర ప్రజలకు తన సేవలను అందిస్తున్న యువ నాయకుడు శ్రీధర్ బాబు పుట్టినరోజు వేడుకలు నిర్వహించడం సంతోషంగా ఉందని తెలిపారు. తన తండ్రి బాటలో పయనిస్తూ జిల్లాకు ఎనలేని సేవలందిస్తున్న మంత్రి శ్రీధర్ బాబు ఆయురారోగ్యాలతో జీవించాలని ఆ భగవంతుడిని ప్రార్థిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు సుంకరి రమేష్ టిపిసిసి ప్రచార కమిటీ ఎగ్జిక్యూటివ్ మెంబర్ సాయిని రవి జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు మొలుగూరి సదయ్య దుబ్బమల్లన్న ఆలయ కమిటీ చైర్మన్ ముద్దమల్ల రవి జిల్లా కాంగ్రెస్ కార్యవర్గ సభ్యుడు పొన్నగంటి రవీందర్ పొన్నగంటి మల్లయ్య దేశిని కోటి కౌన్సిలర్లు ఒగ్గు రమేష్ చందరాజు పొన్నగంటి విష్ణు మాచర్ల రాజు కుతాడి తిరుపతి దిడ్డి రాము మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఎర్రం సతీష్ రెడ్డి డైరెక్టర్ మానుపాటి సూర్య పొన్నగంటి మధు చిన్నింటి నాగేంద్ర పాత ప్రసాద్ పిట్టల రమేష్ బొంగోని వీరన్న శ్రీహరి దేశిని శ్రీనివాస్ కోనరెడ్డి పురెల్ల రాకేష్ ప్రవీణ్ మురళి మారుతి రెడ్డి మైనర్టీ నాయకులు ఎండి సలీం పాషా కిశోరు పాతకాల ప్రవీణ్. తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మంత్రి శ్రీధర్ బాబు జన్మదిన వేడుకలు

**కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తల ఆధ్వర్యంలో కేక్ కటింగ్, ప్రజాసేవలో మంత్రి సేవలను కొనియాడిన నేతలు**



**కరీంనగర్, మే30(నినాదం)**
కొత్తపల్లిలోని వెలిచాల ప్రజా కార్యాలయంలో సమాచార సాంకేతిక, పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు జన్మదిన వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గ ఇన్చార్జి వెలిచాల రాజేందర్రావు ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో కరీంనగర్ మార్కెట్ కమిటీ చైర్మన్ ఆకుల నరసన్నతో పాటు పలువురు కాంగ్రెస్ నాయకులు కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆకుల నరసన్న మాట్లాడుతూ, శ్రీధర్ బాబు ప్రజాసేవకు అంకిత భావంతో పనిచేస్తూ ఐదుసార్లు మంథని ఎమ్మెల్యేగా విజయం సాధించి ప్రత్యేక గుర్తింపు పొందారని అన్నారు. గతంలో పలు మంత్రివర్గాల్లో సేవలందించిన ఆయన ప్రస్తుతం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మంత్రివర్గంలో కీలక బాధ్యతలు నిర్వర్తిస్తూ రాష్ట్ర అభివృద్ధికి విశేష కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. తెలంగాణకు పెట్టుబడులు ఆకర్షించడంలో, ఉమ్మడి కరీంనగర్ జిల్లా అభివృద్ధిలో ఆయన పాత్ర కీలకమని కొనియాడారు. మాజీ స్పీకర్ శ్రీపాదరావు ఆశయాల సాధనకు కట్టుబడి పనిచేస్తూ ప్రజల ఆదరణ పొందిన నాయకుడిగా శ్రీధర్ బాబు నిలిచారని తెలిపారు. భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సముద్రాల రమణారావు, వేల్పుల వెంకటేష్, గండి రాజేశ్వర్, సరిల్ల రతన్ రాజు, కాసారపు కిరణ్కుమార్, మిడిదొడ్డి కపిల్ మాధవ్, గండి శ్యామ్, గండి గణేష్, లక్ష్మణ్రాజు, రాజేష్, కనకరాజు, బాలభద్రి శంకర్ తదితరులు పాల్గొన్నారు. అలాగే వెలిచాల రాజేందర్రావు పిలుపు మేరకు కొత్తపల్లి మండలంలోని ఆరు గ్రామాల్లోనూ మంత్రి శ్రీధర్ బాబు జన్మదిన వేడుకలు నిర్వహించారు. చింతకుంట గ్రామంలో మాజీ ఎంపీటీసీ పట్టెం లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో కేక్ కటింగ్ కార్యక్రమం జరిగింది. కాంగ్రెస్ నాయకులు, సర్పంచులు, పార్టీ శ్రేణులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని మంత్రికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

## ధాన్యం కొనుగోళ్లలో రాష్ట్ర ప్రభుత్వం విఫలం

- కేంద్రం నిధులు అందిస్తున్నా రైతులకు న్యాయం జరగడం లేదు
- బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రామచందర్ రావు




**కరీంనగర్, మే30(నినాదం)**
కరీంనగర్లో నిర్వహించిన బీజేపీ శిక్షణ తరగతుల ప్రారంభోత్సవ కార్యక్రమం అనంతరం జరిగిన విలేకరుల సమావేశంలో బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రామచందర్ రావు రాష్ట్ర ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు చేశారు. ధాన్యం కొనుగోలు విషయంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని, రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. ధాన్యం కొనుగోళ్లకు అవసరమైన నిధులు, రవాణా ఖర్చులు, ఇతర సౌకర్యాల కోసం కేంద్ర ప్రభుత్వమే నిధులు అందిస్తోందని పేర్కొన్న ఆయన, అయినప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం సమర్థంగా కొనుగోళ్లు నిర్వహించలేకపోతోందని విమర్శించారు. రైతుల సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లేందుకు బీజేపీ చేపట్టిన "రైతు గోస -- బీజేపీ భరోసా" యాత్రలో కొనుగోలు కేంద్రాల వద్ద రైతుల కష్టాలను ప్రత్యక్షంగా గమనించామని తెలిపారు. అకాల వర్షాలతో రైతులు నష్టపోయిన నేపథ్యంలో, పంట ఏ పరిస్థితిలో ఉన్నా ప్రతి గింజను కొనుగోలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కొనుగోళ్లకు సంబంధించిన గణాంకాల విషయంలో మంత్రులే పరస్పర విరుద్ధమైన వివరాలు చెబుతున్నారని, ప్రభుత్వానికి స్పష్టమైన సమాచారం లేదని ఆరోపించారు. ధాన్యం కొనుగోళ్లలో రాష్ట్ర ప్రభుత్వం కేవలం మధ్యవర్తి పాత్ర మాత్రమే పోషిస్తోందని, ఈ ప్రక్రియ నిర్వహణకు కేంద్రం రాష్ట్రానికి కమిషన్ కూడా చెల్లిస్తోందని తెలిపారు. కొనుగోలు కేంద్రాల్లో నిల్వ ఉన్న ధాన్యాన్ని యుద్ధ ప్రాతిపదికన పూర్తిగా కొనుగోలు చేయడంతో పాటు అన్ని రకాల వడ్లకు బోనస్ ప్రకటించాలని డిమాండ్ చేశారు. అలాగే, మంత్రి పొన్నం ప్రభాకర్ ఎరువుల కొరతపై ముందస్తు వ్యాఖ్యలు చేయడాన్ని ప్రస్తావిస్తూ, భవిష్యత్తులో ఎరువుల సమస్య తలెత్తితే దానికి కేంద్ర ప్రభుత్వాన్ని బాధ్యురాలిగా చూపే ప్రయత్నాలు చేయవద్దని హెచ్చరించారు. ప్రపంచ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని రైతులకు యూరియా కొరత రాకుండా కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని చెప్పారు. ఈ సమావేశంలో బీజేపీ జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి, మేయర్ కోలగని శ్రీనివాస్, డిప్యూటీ మేయర్ సునీల్ రావు తదితరులు పాల్గొన్నారు.

## మహిళల ఆర్థికాభివృద్ధికి సహకారం అందిస్తాం

**మున్సిపల్ చైర్మెన్ మొలుగు ప్రశాంత్ కుమార్**



**జమ్మికుంట మే 30 (నినాదం)**
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 99 రోజుల కార్యాచరణ ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా ఉమెన్స్ వీక్ కార్యక్రమం శనివారం జమ్మికుంట పట్టణ సమాఖ్య ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మున్సిపల్ చైర్మెన్ మొలుగు ప్రశాంత్ కుమార్,కమిషనర్ గుట్టల మల్లికార్జున స్వామి, మెప్మా ఇంచార్జి టి.ఎం.సి. మల్లీశ్వరిలు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహిళలు ఆర్థికంగా ఎదగాలని, ఇతరులకు ఉపాధి కల్పించే స్థాయికి ఎదగాలని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఉత్తమ సమాఖ్యలు, ఉత్తమ సంఘాలకు పురస్కారం అందించారు. కొత్త సంఘం ఫార్మేషన్, లోన్ మేళా కార్యక్రమం నిర్వహించగా, 16 సంఘాలకు సంబంధించిన 1కోటి 95లక్షల జంబో చెక్ అందించారు. రానున్న రోజుల్లో మహిళా సంఘాల సభ్యులు ఎటువంటి సహాయ సహకారాలు కావాలన్న మేము అందుకు అన్ని విధాల సహకరిస్తామని వారు అన్నారు. అనంతరం సంఘ సభ్యులు ఏర్పాటు చేసిన స్టాల్స్ ను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో స్త్రీనిధి ఆర్ ఎం మదర్, మేనేజర్ రాజేందర్, మున్సిపల్ కౌన్సిలర్లు కొలుగూరి సురేష్, చుంచు రమాదేవి, చందా రాజు, ఫిరోజ్, పాతకాల మౌనిక, శ్రీపతి స్వర్ణలత, మంద రాధ, ఎగిత సుజాత, దిడ్డి కోమల, సి.ఎల్.అర్పిలు జ్యోతి, మంజుల, పట్టణ సమాఖ్య అధ్యక్ష, కార్యదర్శులు కవిత, గీత, స్వర్ణరేఖ, టి.ఎల్.ఎఫ్.ఆర్పి, అర్పిలు, ఓబీలు, పలువురు సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## ఘనంగా మంత్రి శ్రీధర్ జన్మదిన వేడుకలు

**శివాలయంలో మహా అన్నదానం...**



**జమ్మికుంట, మే 30 ( నినాదం)**
నిస్వార్థ ప్రజా సేవకుడు రాష్ట్ర అభివృద్ధి విషయంలో నిరంతరం శ్రమిస్తూ తన పదవికి వన్నెతెచ్చిన రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు జన్మదిన వేడుకలను జమ్మికుంట లో ఘనంగా నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పొన్నగంటి మల్లయ్య ఆధ్వర్యంలో పట్టణంలోని శివాలయం లో మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి శ్రీధర్ బాబు నిండు నూరేళ్లు సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని ప్రత్యేక పూజలు చేసినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో జమ్మికుంట కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు సుంకరి రమేష్ వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఎర్రం సతీష్ రెడ్డి , జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు ములుగు సదయ్య కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి పొనగంటి రవీందర్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సాయిని రవి దేశిని కోటి,జిల్లా నాయకులు, మండల నాయకులు, పట్టణ నాయకులు, జమ్మికుంట కౌన్సిలర్లు, వ్యవసాయ మార్కెట్ డైరెక్టర్లు, యూత్ కాంగ్రెస్ నాయకులు, మహిళా నాయకురాలు, కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.



**8 వ వార్డులో ఘనంగా వేడుకలు**

జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని ఎనిమిదవ వార్డులో కాంగ్రెస్ పార్టీ వార్డు అధ్యక్షురాలు పిడుగు భాగ్యలక్ష్మి గట్టయ్య ఆధ్వర్యంలో మంత్రి శ్రీధర్ బాబు జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. అనంతరం కేక్ కట్ చేసి కాలనీ వాసులకు మిఠాయిలు, పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, కల్మషం లేని మంచి మనసున్న నాయకుడు దుద్దిళ్ల శ్రీధర్ బాబు అని తన తండ్రి వారసత్వాన్ని పునికి పుచ్చుకొని అన్నా అంటే నేను ఉన్నాను అంటూ అనునిత్యం ప్రజల కోసం ప్రజా సంక్షేమం కోసం పనిచేసే నాయకుడు శ్రీధర్ బాబు నిండు నూరేళ్ళ ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కాలనీ వాసులతో పాటు తదితరులు పాల్గొన్నారు.

## వడదెబ్బతో వ్యక్తి మృతి



**జమ్మికుంట, మే 30 (నినాదం)**
కరీంనగర్ జిల్లా ఇల్లందకుంట మండలంలోని సీతంపేట గ్రామానికి చెందిన తెడ్లస్వామి (48) అనే రైతు వడదెబ్బతో మృతి చెందాడు. సీతంపేట గ్రామానికి చెందిన తెడ్ల స్వామి అనే రైతు శనివారం ఉదయం వ్యవసాయ పనులకు వెళ్లి పనులు ముగించుకొని మధ్యాహ్నం రెండు గంటల ప్రాంతంలో ఇంటికి వస్తుండగా వడదెబ్బ తగిలి కింద పడిపోవడంతో రైతులు గమనించి కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు. సంఘటన స్థలానికి చేరుకున్న కుటుంబ సభ్యులు హుటాహుటిన జమ్మికుంట ఆసుపత్రికి తరలించగా అప్పటికే మృతి చెందాడని డాక్టర్లు నిర్ధారించారు. పోస్టుమార్టం నిమిత్తం సివిల్ ఆస్పత్రికి తరలించారు. మృతునికి ఇద్దరు కూతుర్లు ఒక కొడుకు కాగా మృతుని భార్య కవిత ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఇల్లందకుంట ఎస్సై క్రాంతి కుమార్ తెలిపారు.



## శ్రీధర్ బాబు జన్మదినోత్సవం సందర్భంగా దర్గాలో ప్రత్యేక ప్రార్థనలు

- కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేసి ప్రజాసేవలో మరింత ఉన్నత స్థానాలకు చేరుకోవాలని ఆకాంక్ష
- జిల్లా కాంగ్రెస్ మైనారిటీ విభాగం అధ్యక్షుడు మహమ్మద్ తాజోద్దీన్

**కరీంనగర్, మే30(నినాదం)**
ఐటీ, పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లా కాంగ్రెస్ మైనారిటీ విభాగం అధ్యక్షుడు మహమ్మద్ తాజోద్దీన్ ఆధ్వర్యంలో నగరంలోని కరీముల్లా షా దర్గాలో పూల చాదర్ సమర్పించి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. అనంతరం స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, మాజీ ప్రభుత్వ విప్, మాజీ ఎమ్మెల్యే ఆరెపల్లి మోహన్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మహమ్మద్ తాజోద్దీన్ మాట్లాడుతూ, శ్రీధర్ బాబు ఆరోగ్యంగా, ఆయురారోగ్యాలతో ఉండాలని, భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులు చేపట్టాలని ఆకాంక్షించారు. అలాగే తెలంగాణలో కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేసి, రాబోయే కాలంలోనూ ప్రజల మద్దతుతో ప్రభుత్వం కొనసాగేందుకు కృషి చేయాలని కోరారు. పార్టీ కోసం దీర్ఘకాలంగా పనిచేస్తున్న సీనియర్ కార్యకర్తలకు నామినేటెడ్ పదవులు లభించేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మైనారిటీ నాయకులు నేహాల్ అహ్మద్, ఎండి. కలీమొద్దీన్, లైక్ ఖాద్రీ, ఎం.డి. చాంద్, సుంకరి గణపతి, రాజ్కుమార్, జమీలొద్దీన్, షాహీన్షా, హనీఫ్ అహ్మద్, బషీర్, అబ్దుల్ బారి, షబానా, మహమ్మద్ ఆరిఫ్ ఖాన్, జాఫర్, అజీం, ఫజల్ పాషా, ఎం.డి. సలీం, గోపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## చిట్టి డబ్బులు ఇవ్వడం లేదని...

- పురుగుల మందు తాగి ఆత్మహత్యాయత్నం
- సెల్ఫీ తీసుకుంటూ తల్లిదండ్రులను క్షమించాలని కోరిన తనయుడు



**జమ్మికుంట, మే 30 (నినాదం)**
చిట్టి డబ్బులు ఇవ్వకపోవడంతో ఆర్థికంగా తీవ్ర ఇబ్బందులు పడడమే కాకుండా మానసిక వేదనను అనుభవిస్తున్నానని ఒక యువకుడు సెల్ఫీ వీడియో తీసుకుంటూ పురుగుల మందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన సంఘటన కరీంనగర్ జిల్లాలో చోటు చేసుకుంది. జమ్మికుంట మండలం విలాసాగర్ విలాసాగర్ గ్రామానికి చెందిన అరుకాల సాయి కుమార్ జమ్మికుంట పట్టణానికి చెందిన నరహరిశెట్టి రాకేష్ వద్ద ఆరు లక్షల చిట్టి వేశాడు. గడువు ముగిసిన డబ్బులు ఇవ్వకుండా ఇబ్బంది పెట్టడమే కాకుండా తన వద్ద ఉన్న బంగారం క్రెడిట్ కార్డులు తీసుకొని ఇవ్వడం లేదని సెల్ఫీ వీడియో తీసుకుంటూ అమ్మానాన్న నన్ను క్షమించండి అంటూ పురుగుల మందు తాగాడు. దీంతో సాయికుమార్ ను స్థానిక ప్రైవేట్ ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు కేసు నమోదు చేసుకుని విచారిస్తున్నారు.



## కాలువ పూడిక పనులు వేగవంతం

**బుగ్గారం,మే 30,(నినాదం)**
బుగ్గారం మండలం యశ్వంతరావుపేట్ పాటి చెరువు కట్ట కాలువ పూడిక పని 37.45 లక్షలు విలువ గల పని సంక్షేమ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ఆదేశాల మేరకు టెండర్ యాజమాన్యాలు శంకుస్థాపన చేసిన వారం రోజులకే పనులు ప్రారంభం చేసి పూడిక కాల్వకు ఇరువైపుల చెత్త,చెదారం,గుర్రపు డెక్క లాంటివి తీయడం పట్ల రైతులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. అదేవిధంగా ఎస్సారెస్పీ కెనాల్ కింద ఉన్నటువంటి పిల్ల కాలువ చింతలకదిమోరీ ఊర్లో నుండి 300 ఎకరాలు పారుతుంది ఈ కాలువ శుద్ధి చెపియ్యాలని దీని మీద మంత్రి దృష్టి సారించాలని స్థానికులను కోరుతున్నారు.



## పదవీ విరమణ అనంతరం కుటుంబ సభ్యులతో ఆనందంగా, ఆరోగ్యంగా జీవించాలి



**కామారెడ్డి, ప్రతినిధి మే 30 (నినాదం) :**
పదవీ విరమణ పొందిన పోలీసు అధికారికి జిల్లా పోలీస్ కార్యాలయంలో ఘన సన్మానం జిల్లా ఎస్పీ యం.రాజేష్ చంద్ర ఆదేశాల మేరకు, సుదీర్ఘకాలం పోలీసు శాఖకు విశిష్ట సేవలందించి పదవీ విరమణ పొందిన ఏ.సాయిలు (ఏఎస్ఐ,నిజాంసాగర్ పోలీస్ స్టేషన్) ని కుటుంబ సభ్యులతో కలిసి జిల్లా పోలీస్ కార్యాలయానికి ఆహ్వానించి ఘనంగా సన్మానించి వీడ్కోలు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు ఎస్పీ (అడ్మిన్ ) కె.నరసింహ రెడ్డి పాల్గొని,పదవీ విరమణ పొందిన అధికారిని శాలువాతో సత్కరించి, పుష్పగుచ్ఛం అందజేసి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా అదనపు ఎస్పీ మాట్లాడుతూ, దాదాపు 36 సంవత్సరాల పాటు పోలీసు శాఖలో క్రమశిక్షణ, అంకితభావం, నిజాయితీతో సేవలందించిన ఏ.సాయిలు సేవలను కొనియాడారు. ప్రజల భద్రత, శాంతిభద్రతల పరిరక్షణలో ఆయన చేసిన సేవలు శాఖకు ఆదర్శప్రాయమని పేర్కొన్నారు. పదవీ విరమణ అనేది ఉద్యోగ జీవితానికి ముగింపు మాత్రమేనని, కుటుంబంతో కలిసి సంతోషంగా, ఆరోగ్యంగా జీవించేందుకు పదవీ విరమణ అనంతరం అందవలసిన అన్ని ప్రయోజనాలు సకాలంలో అందేలా పోలీసు శాఖ అవసరమైన చర్యలు తీసుకుంటుందని హామీ ఇచ్చారు. భవిష్యత్తులో ఏవైనా సమస్యలు ఎదురైతే శాఖ తరపున పూర్తి సహకారం అందజేస్తామని తెలిపారు. ఏ.సాయిలు 1990 సంవత్సరంలో ఉమ్మడి నిజామాబాద్ జిల్లాలో పోలీసు కానిస్టేబుల్గా పోలీసు శాఖలో చేరి,వివిధ హోదాల్లో సేవలందిస్తూ దాదాపు 36 సంవత్సరాలపాటు ప్రజాసేవలో తనదైన ముద్ర వేశారు. చివరిగా,భగవంతుడు వారికి ఆయురారోగ్యాలు ప్రసాదించి,మిగిలిన జీవితాన్ని కుటుంబ సభ్యులతో సుఖశాంతులు, ఆనందాలతో గడపాలని అదనపు ఎస్పీ ఆకాంక్షించారు. అనంతరం అధికారులు,సిబ్బంది కరతాళధ్వనులతో అభినందనలు తెలియజేస్తూ వారికి ఘనంగా వీడ్కోలు పలికారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐలు సంతోష్ కుమార్, కృష్ణ, ఆర్ఎస్ఐలు,ఎస్ఐలు కుటుంబ సభ్యులు, ఇతర పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# కనుమరుగవుతున్న కళలకు కొత్త జీవం

## కళాకారుడు బతికితే కళ బతుకుతుంది

## కళ బతికితే మన సంస్కృతి చిరస్థాయిగా నిలుస్తుంది

## సహజ రంగుపత్తి, ఖాదీ పునరుద్ధరణే నా జీవిత ధ్యేయం

## రమేష్ రామనాధం



సంప్రదాయాన్ని కాపాడటం అంటే కేవలం గతాన్ని గుర్తు చేసుకోవడం కాదు; భవిష్యత్తుకు బలమైన పునాది వేయడం." ఈ భావనను తన జీవిత ధ్యేయంగా మలచుకున్న వ్యక్తి రమేష్ రామనాధం. మూడు దశాబ్దాలకు పైగా హస్తకళలు, హ్యాండ్లూమ్స్, సహజ రంగులు, సహజ నారలు, ఖాదీ రంగాల్లో పరిశోధన చేస్తూ, కనుమరుగవుతున్న భారతీయ కళాసంపదకు పునర్జీవం పోస్తున్న కళా పునరుద్ధరణ వేత్తగా ఆయన ప్రత్యేక గుర్తింపు పొందారు. 1924లో బ్రిటిష్ రాజవంశం చేత అత్యున్నత గౌరవం పొందిన నేతకారుడు రామలింగం వారసత్వాన్ని కొనసాగిస్తూ, భారతీయ హస్తకళల వైభవాన్ని తిరిగి నిలబెట్టాలనే సంకల్పంతో రామనాధం తన ప్రయాణాన్ని కొనసాగిస్తున్నారు. ఖాదీ సంప్రదాయ ప్రక్రియల పునరుద్ధరణ, సహజ రంగు పత్తి పరిరక్షణ, చెరియాల్ బొమ్మల పునరుజ్జీవనం, ఔరంగాబాద్‌లో నాలుగు శతాబ్దాల చరిత్ర కలిగిన చేతి కాగితం పరిశ్రమ పునరుద్ధరణ వంటి అనేక విశిష్ట కార్యక్రమాలకు ఆయన నాయకత్వం వహించారు. దేశవ్యాప్తంగా వేలాది మంది విద్యార్థులు, కళాకారులు, పరిశోధకులు, సంస్థలతో కలిసి భారతీయ సాంస్కృతిక వారసత్వంపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించిన ఆయన, కళను కేవలం వృత్తిగా కాకుండా ఒక సామాజిక బాధ్యతగా భావిస్తారు. సంప్రదాయం, సంస్కృతి, సహజ వనరులు, కళాకారుల జీవనోపాధి, యువత పాత్ర వంటి అనేక అంశాలపై ఆయన ఆలోచనలు లోతైనవిగా, మార్గదర్శకంగా ఉంటాయి. సహజ రంగు పత్తి పునరుద్ధరణ నుంచి చెరియాల్ బొమ్మల పరిరక్షణ వరకు... భారతీయ కళా సంపద భవిష్యత్తుపై తన దృక్పథాన్ని పంచుకున్న రమేష్ రామనాధంతో 'నినాదం' బ్యూరో చీఫ్ గుంపుల ఇందిరా ప్రియదర్శిని జరిపిన ప్రత్యేక ముఖాముఖి ...

> **"మన సంస్కృతిని కాపాడుకోవడం అంటే కేవలం గతాన్ని గుర్తుచేసుకోవడం కాదు; భవిష్యత్తు తరాలకు దాన్ని జీవించి ఉంచడం."**
>
> **- రామనాధం**



**1. నినాదం:** సహజ రంగు పత్తిని పునరుద్ధరించాలనే ఆలోచన మీకు ఎలా వచ్చింది?

**రామనాధం:** మా ముత్తాతగారి జ్ఞాపకార్థం 2008లో ఒక సంస్థను ప్రారంభించాము. ఆ సందర్భంగా ఏదైనా సంప్రదాయ కళను పునరుద్ధరించాలని భావించాం. తెలుగు రాష్ట్రాల్లోని అన్ని హ్యాండ్లూమ్ రంగాలను పరిశీలించినప్పుడు అత్యంత క్లిష్ట పరిస్థితిలో ఉన్నది ఖాదీ పరిశ్రమ అని తెలుసుకున్నాం. అందుకే ముందుగా దానిపైనే దృష్టి పెట్టాం. ఖాదీ అంటే పొందూరు గుర్తుకొస్తుంది. అక్కడి ఎర్రపత్తి ప్రత్యేకతను అధ్యయనం చేస్తూ సహజ రంగు పత్తి ప్రాముఖ్యతను తెలుసుకున్నాను. అలా సహజ రంగు పత్తి పునరుద్ధరణ ప్రయాణం ప్రారంభమైంది.

**2. నినాదం:** ఈ ప్రయాణంలో మీకు మొదటిసారిగా ఎదురైన సవాలు ఏమిటి?

**రామనాధం:** నేను మొదట చూసిన ఎర్రపత్తి అసలు రంగును కోల్పోయి పలుచటి ఛాయకు చేరుకుంది. అసలైన ముదురు రంగుల కోసం అన్వేషణ ప్రారంభించాను. గ్రామీణ ప్రాంతాల్లో తిరిగి కొద్దికొద్దిగా విత్తనాలను సేకరించాను. వాటిని సాగు చేసి మెరుగైన రకాలుగా అభివృద్ధి చేశాను. తరువాత భారతీయ విత్తనాలు, విదేశీ విత్తనాల మధ్య తేడాలను అధ్యయనం చేసి దేశీయ విత్తనాలను కాపాడే ప్రయత్నం ప్రారంభించాం.

**3. నినాదం:** ఒకప్పుడు ఆంధ్రప్రదేశ్‌లో విస్తరించిన సహజ రంగు పత్తి ఎందుకు కనుమరుగైందని మీరు భావిస్తున్నారు?

**రామనాధం:** శ్రీకాకుళం ప్రాంతంలో కొండపత్తి విస్తృతంగా ఉండేది. గిరిజనులు పత్తిని సేకరించి ఖాదీ కేంద్రాలకు అమ్మేవారు. కానీ తరువాత టీ పొడితో కృత్రిమంగా ఎర్రరంగు తయారు చేయడం ప్రారంభమైంది. దాంతో సహజ ఎర్రపత్తి కొనుగోలు తగ్గిపోయింది. రైతులు కూడా సాగు మానేశారు. ప్రస్తుతం ఆ పాత రకాల విత్తనాలను మళ్లీ అభివృద్ధి చేసి వాటి అసలు రంగులను తిరిగి తీసుకురావడానికి కృషి చేస్తున్నాం.

**4. నినాదం:** బీటీ పత్తితో పోలిస్తే సహజ రంగు పత్తి ప్రత్యేకత ఏమిటి?

**రామనాధం:** బీటీ పత్తిలో ఎరువులు, పురుగుమందుల వినియోగం అధికంగా ఉంటుంది. దిగుబడి ఎక్కువగా వచ్చినప్పటికీ ఖర్చు కూడా చాలా ఎక్కువ. సహజ రంగు పత్తిలో రసాయనాల అవసరం తక్కువ. భూమి ఆరోగ్యం దెబ్బతినదు. పర్యావరణానికి హాని తక్కువ. పత్తి అసలు ఒక చెట్టు. దాన్ని చెట్టు మాదిరిగా పెంచితే దీర్ఘకాలం దిగుబడి ఇస్తుంది. సరైన మిశ్రమ పంటల విధానంలో సాగు చేస్తే రైతులకు మంచి లాభాలు వస్తాయి.

**5. నినాదం:** సహజ రంగు పత్తి సాగు వైపు రైతులు మళ్లేందుకు ప్రభుత్వం ఏమి చేయాలి?

**రామనాధం:** ప్రభుత్వం ముందుగా కొన్ని ఎంపిక చేసిన గ్రామాల్లో సహజ వ్యవసాయ పద్ధతిలో రంగు పత్తి సాగును ప్రోత్సహించాలి. ప్రతి గ్రామంలో ఉన్న పంచాయతీ లేదా ప్రభుత్వ భూముల్లో పత్తి చెట్లను పెంచి, వాటి నిర్వహణను మహిళా సంఘాలు లేదా స్వయం సహాయక బృందాలకు అప్పగించాలి. వారి ద్వారా లాభదాయక నమూనాలను చూపగలిగితే రైతులు స్వయంగా ముందుకు వస్తారు. సుస్థిర ఫ్యాషన్, స్లో ఫ్యాషన్ వంటి భావనలకు సహజ రంగు పత్తి ఉత్తమ ప్రత్యామ్నాయం.

**6. నినాదం:** దిగుబడి తక్కువగా ఉండటం రైతులకు సమస్యగా మారదా?

**రామనాధం:** ప్రారంభంలో కొంత ఇబ్బంది ఉండొచ్చు. అయితే ప్రస్తుతం కొన్ని వ్యవసాయ విశ్వ విద్యాలయాలతో కలిసి దిగుబడి పెంపుపై పరిశోధనలు చేయడానికి సిద్ధమవుతున్నాం. కేవలం దిగుబడి మాత్రమే కాకుండా నీటి వినియోగం, పర్యావరణ ప్రభావం, కార్బన్ ఉద్గారాలు వంటి అంశాలను కూడా పరిగణనలోకి తీసుకోవాలి. భవిష్యత్తులో కార్బన్ క్రెడిట్ల రూపంలో కూడా రైతులకు ప్రయోజనాలు లభించే అవకాశం ఉంది.

**7. నినాదం:** సహజ రంగు పత్తితో తయారయ్యే వస్త్రాలకు మార్కెట్‌లో డిమాండ్ ఎలా ఉంది?

**రామనాధం:** డిమాండ్ చాలా ఉంది. అయితే ఇది ప్రీమియం ఉత్పత్తి కాబట్టి పరిమిత మార్కెట్ ఉంటుంది. ఖాదీ వ్యవస్థతో అనుసంధానం చేస్తే కళాకారులకు, నేత కళాకారులకు మంచి గిట్టుబాటు ధర లభిస్తుంది.

**8. నినాదం:** విదేశీ ఫ్యాషన్ బ్రాండ్లు లేదా డిజైనర్లు మీ పనిపై ఆసక్తి చూపుతున్నారా?

**రామనాధం:** అవును. కొన్ని అంతర్జాతీయ బ్రాండ్లు ఆసక్తి చూపించాయి. ప్రస్తుతం చర్చలు కొనసాగుతున్నాయి. భవిష్యత్తులో మంచి అవకాశాలు ఉన్నాయని భావిస్తున్నాం.

**9. నినాదం:** నిర్మల్, కొండపల్లి వంటి సాంప్రదాయ హస్తకళలు నేడు తమ జీవాన్ని, ఉనికిని కోల్పోవడానికి గల ప్రధాన కారణాలు ఏమిటి? అలాగే టస్సర్ సిల్క్ సాగు పునరుద్ధరణ వల్ల కలిగే ప్రయోజనాలేమిటి?

**రామనాధం:** తెలంగాణలో నిర్మల్ కళ ఒకప్పుడు అత్యంత వైభవంగా ఉండేది. నిర్మల్ బొమ్మలు, ఫర్నిచర్, అలంకరణ వస్తువులు తయారు చేసే కళాకారులు స్వయంగా సహజ పద్ధతుల్లో బంగారు, వెండి రంగులను తయారుచేసి వాటిని ఉపయోగించేవారు. నేడు ఆ రంగులను తయారుచేసే వారే లేకపోవడంతో ఆ కళ అసలైన స్వరూపం కనుమరుగైపోతోంది. అదేవిధంగా తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ ప్రాంతాల్లో ప్రత్యేకమైన టస్సర్ సిల్క్ సాగు ఉండేది. ప్రస్తుతం అది దాదాపు అంతరించిపోయింది. టస్సర్ సిల్క్‌ను మళ్లీ ప్రోత్సహిస్తే గిరిజనులకు ఉపాధి లభిస్తుంది. నేత పనివారికి కొత్త అవకాశాలు ఏర్పడతాయి. ముఖ్యంగా సహజ రంగులతో కూడిన టస్సర్ సిల్క్‌కు ప్రత్యేకమైన మెరుపు ఉంటుంది. ఆ ప్రత్యేకత మల్బరీ సిల్క్‌లో కనిపించదు. కొండపల్లి బొమ్మల పరిస్థితి కూడా ఇదే. ఒకప్పుడు ఎద్దుల బండి, దశావతారం వంటి సంప్రదాయ రూపాలు జీవంతో నిండిపోయి ఉండేవి. నేడు సరైన శిక్షణ, అవగాహన లేకపోవడంతో వాటి కళాత్మకత తగ్గిపోయింది. కళలో జీవం ఉండాలి. పూర్వం కళాకారులు బొమ్మలకు కళ్లను చివర్లో వేయడం ద్వారా వాటికి 'ప్రాణ ప్రతిష్ఠ' చేసినట్టుగా భావించేవారు. అంతటి నిబద్ధతతో పనిచేసేవారు. ఇప్పుడు ఆ కమిట్‌మెంట్ తగ్గిపోవడం, మూలాలను మరచిపోవడం వల్ల కళల అసలు స్వరూపం మారిపోతోంది. ఆధునికీకరణ అవసరమే కానీ, దాని పేరుతో మూలాలను కోల్పోవడం ప్రమాదకరం.



**10. నినాదం:** శ్రీకాళహస్తి పెన్ కలంకారీ, మచిలీపట్నం బ్లాక్ ప్రింటింగ్ వంటి సంప్రదాయ కళలు నేడు స్క్రీన్ ప్రింటింగ్, కెమికల్ రంగుల వైపు వెళ్లిపోతున్నాయి. దీనిపై మీ అభిప్రాయం ఏమిటి?

**రామనాధం:** కలంకారీ అనేది కేవలం ఒక డిజైన్ కాదు.. అది ఒక సంస్కృతి, ఒక చరిత్ర. శ్రీకాళహస్తి పెన్ కలంకారీ, మచిలీపట్నం బ్లాక్ ప్రింటింగ్ రెండింటికీ ప్రత్యేకమైన వారసత్వం ఉంది. కానీ ప్రస్తుతం స్క్రీన్ ప్రింటింగ్, రసాయనిక రంగుల వాడకం పెరగడంతో అసలైన కలంకారీ గుర్తింపు కోల్పోతోంది. కలంకారీ ఎలా పుట్టింది? ఎలా అభివృద్ధి చెందింది? అనే అవగాహన చాలా మందికి లేదు. ఇంకో ముఖ్యమైన విషయం ఏమిటంటే, రామాయణం, మహాభారతం వంటి పవిత్ర ఇతిహాసాల చిత్రాలను వస్త్రాలపై ముద్రించి వాటిని సాధారణ వినియోగ వస్తువులుగా మార్చడం గురించి మనం ఆలోచించాలి. మన సంస్కృతి, ఆచారాలను గౌరవించే దృష్టితో వాటిని వినియోగించడంలో జాగ్రత్త అవసరం. వాటి పట్ల మనకు నిజమైన గౌరవం ఉంటే, వాటిని కేవలం ఫ్యాషన్ అంశాలుగా చూడకూడదు.

**11. నినాదం:** యువ కళాకారుల్లో నైపుణ్యాన్ని పెంపొందించి, కళలో స్పష్టత మరియు జీవకళను తీసుకురావడానికి ప్రభుత్వం, ప్రైవేట్ సంస్థలు ఏమి చేయాలి?

**రామనాధం:** ప్రస్తుతం సంప్రదాయ కళల్లో ఎక్కువ మంది కళాకారులు 40 ఏళ్లకు పైబడిన వారే. యువతలో ఈ కళల పట్ల ఆసక్తి తగ్గిపోతోంది. ప్రధాన కారణం జీవనోపాధి సమస్య. కళాకారులు తమ కుటుంబాలను పోషించుకోలేని పరిస్థితిలో ఉన్నారు. ప్రతి సంవత్సరం అనేక కళారూపాల్లో కళాకారుల సంఖ్య తగ్గిపోతోంది. అందువల్ల కళాకారుల ఉత్పత్తులకు మార్కెట్ పెరగాలి. అమ్మకాలు పెరిగితేనే కళాకారులకు ఆదాయం పెరుగుతుంది. శిక్షణా కార్యక్రమాలు కూడా కేవలం పేరుకే కాకుండా నిర్మాణాత్మకంగా ఉండాలి. మేము ఖాదీ, చెరియాల్ బొమ్మల పునరుజ్జీవన కోసం స్వంత నిధులతో పరిశోధనలు, పుస్తకాలు, డాక్యుమెంటరీలు రూపొందిస్తున్నాం. ఇవి ఆదర్శ నమూనాలుగా ఉపయోగపడతాయి. పాఠశాల స్థాయిలోనే సంప్రదాయ కళలను పాఠ్యాంశాల్లో భాగం చేయాలి. అప్పుడు పిల్లల్లో కళల పట్ల అవగాహన, అభిమానం పెరుగుతుంది.

**12. నినాదం:** తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లో కనుమరుగవుతున్న కళలను కాపాడేందుకు మీరు చేస్తున్న ఇతర ప్రయత్నాలేమిటి?

**రామనాధం:** కరోనా ముందు ప్రతి నెల ఒక సంప్రదాయ కళపై వర్క్‌షాప్‌లు నిర్వహించేవాళ్లం. కళాకారులను ప్రజలతో నేరుగా కలిపే ప్రయత్నం చేశాం. ఇటీవల చెరియాల్ బొమ్మలతో కథల ప్రదర్శనలు, తోలుబొమ్మలాట కార్యక్రమాలు నిర్వహించాం. ప్రజల నుంచి అద్భుతమైన స్పందన లభించింది. నా అభిప్రాయం ప్రకారం, సమాజం కళాకారుడిని పోషిస్తే కళాకారుడు కళను పోషిస్తాడు. ప్రతి పండుగ, ప్రతి ఉత్సవంలో కనీసం ఒక సంప్రదాయ కళాకారుల బృందానికి అవకాశం కల్పిస్తే కళలు, కళాకారులు, సంస్కృతి అన్నీ నిలబడతాయి. అది ప్రభుత్వ బాధ్యత మాత్రమే కాదు, సమాజంలోని ప్రతి ఒక్కరి బాధ్యత కూడా.

**13. నినాదం:** చెరియాల్ బొమ్మలు వంటి కళలపై ప్రజల్లో అవగాహన పెంచేందుకు మీరు చేస్తున్న కార్యక్రమాలేమిటి?

**రామనాధం:** చెరియాల్ బొమ్మల పునరుజ్జీవనంపై గత పదిహేనేళ్లుగా పనిచేస్తున్నాను. వాటి చరిత్ర, కథలు, తాళపత్ర గ్రంథాలు, పాత నమూనాలను సేకరించి అధ్యయనం చేశాం. సహజ రంగులు, సహజ ముడిసరులతో పాతకాలపు విధానంలో బొమ్మలను తిరిగి తయారు చేస్తున్నాం. దీనిపై ఒక పుస్తకం, డాక్యుమెంటరీ కూడా సిద్ధం చేస్తున్నాం.

**14. నినాదం:** చెరియాల్ బొమ్మలు, సహజ రంగులు వంటి సంప్రదాయ కళలపై యువత ఆసక్తి చూపిస్తున్నారా?

**రామనాధం:** యువతలో ఆసక్తి ఉంది. సోషల్ మీడియా ద్వారా కళల గురించి అవగాహన పెరుగుతోంది.
అయితే ఒక కళను లోతుగా అధ్యయనం చేయకుండా పైపైన తెలుసుకుని ప్రచారం చేసే పరిస్థితి కూడా కనిపిస్తోంది. ఒక కళను ఎంచుకుని దాని చరిత్ర, సాంకేతికత, ప్రాముఖ్యతను క్షుణ్ణంగా అధ్యయనం చేస్తే మరింత ప్రభావవంతంగా ప్రచారం చేయగలుగుతారు.

**15. నినాదం:** భవిష్యత్తులో మీరు చేపట్టాలనుకుంటున్న కొత్త ప్రాజెక్టులు ఏమైనా ఉన్నాయా?

**రామనాధం:** కలంకారీ చరిత్రకు సంబంధించిన ఆధారాలను సేకరించి, దాని అసలు రూపాన్ని పునరుద్ధరించే ప్రాజెక్టు చేపట్టాలనుకుంటున్నాం. అలాగే కొండపల్లి బొమ్మల అసలైన సంప్రదాయ విధానాన్ని తిరిగి స్థాపించాలనే సంకల్పం ఉంది. ఇంకా అనేక సంప్రదాయ కళలపై పరిశోధనలు కొనసాగుతున్నాయి.

**16. నినాదం:** కళాకారులకు, యువతకు మీరు ఇచ్చే సందేశం ఏమిటి?

**రామనాధం:** ఏ కళనైనా లోతుగా అధ్యయనం చేయాలి. ఆ కళ ఎప్పుడు పుట్టింది? ఎలా అభివృద్ధి చెందింది? ఎలాంటి మార్పులు ఎదుర్కొంది? అనే విషయాలు తెలుసుకోవాలి. మూలాలను కాపాడుకుంటూనే ఆధునిక అవసరాలకు అనుగుణంగా ఉత్పత్తులు రూపొందిస్తే కళలకు మళ్లీ పూర్వవైభవం వస్తుంది. అయితే ఇది సులభమైన ప్రక్రియ కాదు. సహనం, పరిశోధన, నిబద్ధత అవసరం.

సహజ రంగు పత్తి నుంచి చెరియాల్ బొమ్మల వరకు, ఖాదీ నుంచి కలంకారీ వరకు—మరచిపోతున్న భారతీయ సంప్రదాయాల పునరుజ్జీవనానికి రమేష్ రామనాధం చేస్తున్న కృషి నిజంగా స్ఫూర్తిదాయకం. కళలను కాపాడటం అంటే కేవలం గతాన్ని సంరక్షించడం కాదు; భవిష్యత్ తరాలకు సాంస్కృతిక వారసత్వాన్ని అందించడం అని ఆయన మాటల్లో స్పష్టమవుతోంది.

**ఇంటర్వ్యూ**
**గుంపుల ఇందిరా ప్రియదర్శిని యాదవ్**
**బ్యూరో చీఫ్, నినాదం**





NINADAM CINEMA

## వారణాసి స్టిల్స్ లీక్..



టాలీవుడ్ సూపర్ స్టార్ మహేష్ బాబు, దర్శకధీరుడు ఎస్.ఎస్. రాజమౌళి కాంబినేషన్‌లో రూపొందుతున్న చిత్రం 'వారణాసి'పై దేశవ్యాప్తంగా భారీ అంచనాలు నెలకొన్నాయి. సినిమా ప్రకటించిన నాటి నుంచే ఈ ప్రాజెక్టుపై అభిమానులు, సినీ వర్గాల్లో ఆసక్తి పెరుగుతూనే ఉంది. ఇటీవల విడుదలైన టీజర్‌తో ఈ చిత్రం ప్రేక్షకులను ఓ కొత్త ప్రపంచంలోకి తీసుకెళ్లబోతోందనే సంకేతాలు మరింత బలపడ్డాయి. అయితే సినిమా షూటింగ్ ఎంత వేగంగా సాగుతోందో, అంతే వేగంగా లీకుల సమస్య కూడా చిత్రబృందాన్ని వెంటాడుతోంది. ముఖ్యంగా రాజమౌళి సినిమాల విషయంలో భద్రతా చర్యలు అత్యంత కట్టుదిట్టంగా ఉంటాయని పేరుంది. గతంలో ఆయన తెరకెక్కించిన చిత్రాల సమయంలో కూడా లీకులను అరికట్టేందుకు ప్రత్యేక చర్యలు తీసుకున్నారు. కానీ 'వారణాసి' విషయంలో మాత్రం వరుసగా కొన్ని విజువల్స్ బయటకు రావడం చర్చనీయాంశంగా మారింది. కొద్ది నెలల క్రితం మహేష్ బాబు, పృథ్వీరాజ్ సుకుమారన్ పాల్గొన్న కీలక సన్నివేశానికి సంబంధించిన వీడియో క్లిప్ సోషల్ మీడియాలో వైరల్ అయిన సంగతి తెలిసిందే.

## పులి-మేకతో రోజా రీ ఎంట్రీ

సీనియర్ నటి, ఫైర్ బ్రాండ్ రోజా సెల్వమణి ఒకప్పుడు తెలుగు, తమిళ్ ఇండస్ట్రీలలో తనకంటూ ఒక ప్రత్యేకమైన గుర్తింపు తెచ్చుకున్న రోజా.. రాజకీయాల్లోకి వచ్చాకా సినిమాలు తగ్గించారు. ఇక తాజాగా రోజా తమిళ్ సినిమాలో రీఎంట్రీ ఇచ్చారు. దాదాపు 12 ఏళ్ళ తరువాత ఆమె నటిస్తోన్న చిత్రం లెనిన్ పాండియన్. ఈ సినిమా తెలుగులో పులి మేక అనే పేరుతో రిలీజ్ కానుంది. డి.డి. బాలచంద్రన్ దర్శకత్వం వహిస్తోన్న ఈ చిత్రానికి మ్యూజిక మ్యాస్ట్రో ఇళయరాజా సంగీతం అందించారు. ఈ చిత్రంలో గంగై అమరన్, దర్శన్ గణేశన్ కీలక పాత్రల్లో నటించారు. ఇప్పటికే పులి మేక చిత్రం నుంచి రిలీజైన పోస్టర్స్, టీజర్ ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకున్నాయి.





## కరిష్మా కపూర్ తాజా వెబ్ సీరిస్ బ్రౌన్

బాలీవుడ్ సీనియర్ నటి కరిష్మా కపూర్ ప్రధాన పాత్రలో నటిస్తున్న తాజా వెబ్ సిరీస్ 'బ్రౌన్'. ఈ సిరీస్ ట్రైలర్‌ను మేకర్స్ తాజాగా విడుదల చేశారు. ఈ ట్రైలర్ చూస్తుంటే.. సిరీస్ కోల్‌కతా నేపథ్యంలో సాగే ఒక సైకలాజికల్ క్రైం థ్రిల్లర్ అని తెలుస్తుంది. ఒకప్పుడు నగరంలోనే అత్యుత్తమ పోలీసు అధికారిణిగా పేరు తెచ్చుకుని ఆ తర్వాత జరిగిన కొన్ని సంఘటనల వల్ల మానసిక క్షోభను అనుభవిస్తూ, మద్యానికి బానిసైన రీటా బ్రౌన్ (కరిష్మా కపూర్) అనే ఆఫీసర్ చుట్టూ ఈ కథ తిరుగుతుంది. నగరంలో ఒక ప్రముఖ వ్యాపారవేత్త కుమార్తె దారుణ హత్యకు గురికావడంతో, ఈ కేసును దర్యాప్తు చేయడానికి రీటా బ్రౌన్ మళ్లీ విధుల్లోకి రావలసి వస్తుంది. ఈ క్రమంలో ఆమె తన జూనియర్ ఆఫీసర్ ఇనస్పె◌క్టర అర్జున్ (సూర్య శర్మ)తో కలిసి విచారణను ప్రారంభిస్తుంది. ఈ కేసును ఛేదించే ప్రక్రియలో వారు తమ వ్యక్తిగత జీవితంలోని బాధలను, గతాన్ని ఎలా ఎదుర్కొన్నారనేదే ఈ సిరీస్ కథాంశం.

Printed, Published & Owned by B.Srinivas, Printed at Sree Seshasai Enterprises Plot no.98/1, Co-operative Industrial Estate, Gandhi Nagar, Near Balanagar Medchel, Malkajgiri Dist. Hyderabad 500037 (T.S)
Published at Plot S11, 3rd Floor, Ballard Estate Margadarshi Building Tarnaka Secundrabad, Hyderabad 500 007 (T.S), Editor : B.Srinivas, PRGI.REGN.NO. APTEL /2003/11288, CELL : +91 8333068787